RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం


PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

| హైదరాబాద్ | 27 డిసెంబర్ 2025 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:175 |
|---|---|---|---|---|---|

## డా. మన్మోహన్ సింగ్ గొప్ప రాజనీతిజ్ఞుడు మహేష్ కుమార్ గౌడ్



గాంధీ భవన్ లో మాజీ రాష్ట్రపతి శంకర్ దయల్ శర్మ వర్ధంతి, మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు

**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్. గొప్ప రాజనీతిజ్ఞుడు, ప్రఖ్యాత ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ డా. మన్మోహన్ సింగ్ గారి వర్ధంతి సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. × డా. మన్మోహన్ సింగ్ గారు నిజాయితీ, దూరదృష్టి, అంకితభావంతో దేశాభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.× దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభం నుంచి బయటకు తీసుకువచ్చి, అభివృద్ధి పథంలో నడిపించిన అపూర్వ నాయకుడు డా. మన్మోహన్ సింగ్ గారని తెలిపారు. × ఆర్థిక సంస్కరణల ద్వారా భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక వేదికపై నిలబెట్టిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. ఆర్థిక స్వేచ్ఛ, పరిశ్రమల అభివృద్ధి, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ వంటి కీలక నిర్ణయాలు దేశ భవిష్యత్తును మార్చాయని అన్నారు.× ప్రధానమంత్రిగా వ్యక్తిగత ప్రతిష్ఠకన్నా దేశ హితానికే ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడు డా. మన్మోహన్ సింగ్ గారని మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. × రాజకీయాల్లో అరుదైన నిజాయితీకి, వినయానికి ఆయన ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత దేశానికి ఆదర్శమని అన్నారు.× గొప్ప మానవతావాది, నవ భారత శిల్పిగా డా. మన్మోహన్ సింగ్ గారు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తారని టీపీసీసీ అధ్యక్షులు తెలిపారు.× ఆ మహనీయుని ఆలోచనలు, చేపట్టిన సంస్కరణలు, దేశాభివృద్ధికి వేసిన పునాదులు ఎన్నటికీ మరచిపోలేనివని అన్నారు. × డా. మన్మోహన్ సింగ్ గారి జీవితం ప్రజా సేవకు, నిజాయితీకి, విజ్ఞానానికి ప్రతిరూపమని కొనియాడారు.



**జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి )**మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహనీయునికి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి శాసనమండలి చీఫ్ విప్ శ్రీ పట్నం మహేందర్ రెడ్డి నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ తో కలిసి ముఖ్యమంత్రి నివాళులర్పించారు.

## తెలంగాణ రాష్ట్ర శాసనసభ నూతన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రేండ్ల తిరుపతి





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి డిసెంబర్ 26, 2025హైదరాబాద్....** శాసనసభ కార్యదర్శి ఛాంబర్ లో ప్రస్తుత లెజిస్లేటివ్ సెక్రటరీ డాక్టర్ వి. నరసింహా చార్యులు గారి నుండి బాధ్యతలను స్వీకరించిన తిరుపతి గారు.అనంతరం అధికార నివాసంలో శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కార్యదర్శి తిరుపతి గారు, మండలి కార్యదర్శి నరసింహా చార్యులు గారు. ఈసందర్భంగా శాసనసభ నూతన కార్యదర్శి తిరుపతి గారికి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపిన





**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా గాంధీ భవన్ లో.కేక్ కట్ చేసి సంబరాలు చేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం పాల్గొన్న ఉపాధ్యక్షులు కుమార్ రావ్, కైలాష్ కుమార్, సంగిశెట్టి జగదీష్, అల్లం భాస్కర్, సంజీవ్ నాయక్ తదితరులు

## కొత్త జీఓతో జర్నలిస్టులకు ఎలాంటి నష్టం జరగదు

## -తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన అక్రెడిటేషన్ మార్గదర్శకాలు వృత్తిపరమైన జర్నలిస్టులను నష్టపర్చవని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేసారు. సంక్షేమ చర్యలు ఎలాంటి వివక్షత లేకుండా అందరికీ వర్తించడంతో పాటు ఇంకా మెరుగైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు యోచిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వపు అక్రెడిటేషన్ ఉత్తర్వులు ఉర్దూ జర్నలిస్టుల పట్ల అనుసరించిన వివక్షతను, చిన్న పత్రికల పట్ల చూపిన చిన్న చూపును తెలంగాణ హైకోర్టు కొట్టి వేసిన అంశాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసారు. ఈ నేపథ్యంలోనే వాటిని కొత్త జీఓలో మార్పు చేసిన విషయాన్ని ఆయన వెల్లడించారు. నూతన జీఓపై కొందరు ఉద్దేశ్యపూర్వకంగా అవాస్తవాలను వెల్లడిస్తూ, వక్రీకరిస్తూ సంక్షేమ చర్యలు విలేకరులకు మాత్రమే వర్తిస్తాయని చెబుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేసారు. ఇందులో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. వృత్తిపరమైన జర్నలిస్టులందరికీ ఇవి వర్తిస్తాయని ఆయన స్పష్టం చేసారు. ఈ విషయాలపై అవసరమైతే వివరణ కొరవచ్చని ఆయన సూచించారు. జర్నలిస్టుల సంక్షేమ చర్యల పట్ల ముఖ్యమంత్రితో, సమాచార శాఖ మంత్రితో ఎప్పుడైనా మాట్లాడడానికి అవకాశాలు ఎలాగూ ఉంటాయన్నారు. ఇందుకు విరుద్ధంగాఓ రాజకీయ ఎత్తుగడతో కొన్ని శక్తులు ఆందోళన చేయాలని తలపెట్టడం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల పట్ల, వారి సమస్యల పట్ల రేవంత్ రెడ్డి నాయకత్వాన ఉన్న ప్రజా ప్రభుత్వం సానుకూల పరిష్కారానికి వెళ్తుంది తప్పా, గత ప్రభుత్వం మాదిరిగా వివక్షత చూపే అవకాశమే లేదని ఆయన తెలిపారు. నూతన జీఓపై పనిగట్టుకొని కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని విశ్వసించరాదని వర్కింగ్ జర్నలిస్టులకు శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.





కాచిగూడలో గౌడ్స్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## అసెంబ్లీ నూతన సెక్రటరీగా ఆర్ తిరుపతి



హైదరాబాద్ అసెంబ్లీ నూతన సెక్రటరీ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆర్.తిరుపతి శుక్రవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని తన ఛాంబర్ లో శాసన మండలి సెక్రటరీ డా.నరసింహ చార్యులు తో మర్యాద పూర్వకంగా కలిసారు.

## బాధ్యతలు స్వీకరించిన 12 మంది జోనల్ అధికారులు

వార్తా 2 లో

ప్రజాబలం

27 డిసెంబర్ 2025 శనివారం

# హైడ్రా చేస్తున్న పనుల పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

## మీరు కబ్జాలు చేసి దోచుకున్న వాటిని హైడ్రా కూల్చివేస్తుంది

## చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎంపీ...



.కేటీఆర్ హైదరాబాద్ లో తొడలు కొడుతున్నారునేను బూతులు మాట్లాడతా అని కేటీఆర్ అంటున్నారుకట్టే,కొట్టే,తెచ్చే మీ కుటుంబానికి వర్తిస్తుంది కేటీఆర్నీళు ,,నిధులు,నియామకాల పేరుతో తెలంగాణ ప్రజలను మీరు వచించలేదా...? కేటిఆర్కేసీఆర్ ఉద్యమకారుని అవతారం ఎత్తి,పిట్ట కథలు కట్టి,సీఎం పదవిని అధికారాన్ని కొట్టి రా(ష్టాన్ని అప్పుల చేసి మీ కుటుంబానికి సంపద తెచ్చారుహైడ్రా చేస్తున్న పనుల పట్ల హైదరాబాద్ నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారుబిఆర్ఎస్ హయాంలో నాళాలను కబ్జాలు చేసి ఇళ్ళు కట్టారు.వానాకాలం వస్తే ఇళ్ళన్నీ మునిగి ప్రజలకు ఆస్తి నష్టం జరిగేదిబిఆర్ఎస్ హయాంలో కాలనీలు,పార్కులను కబ్జాలు చేసి దండుపాళ్యం ముఠాలా దోచుకున్నారుమీరు కబ్జాలు చేసి దోచుకున్న వాటిని హైడ్రా కూల్చివేస్తుందిహైడ్రా ప్రజల కోసం కూల్చివేతలు చేపడుతోందిమీరు గొప్పగా చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగాయిమీ బాగోతం తెలంగాణ ప్రజలకు చెప్పడానికి దేవుడు మేడిగడ్డ పిల్లర్లు కుంగడం ద్వారా మీ అవినీతిని బయటపెట్టారుబిఆర్ఎస్ హయాంలో సన్న బియ్యం,రేషన్ కార్డులు,ఇళ్ళు ప్రజలకు ఇచ్చారా...?కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం అంటే డబ్బులు ఇవ్వడం కాదు కేటిఆర్మహిళలకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం కోటి మంది మహిళలను కోటీశ్వరులు అవుతారుకేటీఆర్ బుద్ధి,జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారురేవంత్ రెడ్డి మెరిట్ కోటాలో సీఎం అయ్యారునువ్వు మేనేజ్ మెంట్ కోటాలో రాజకీయాల్లోకి వచ్చావు కేటిఆర్నువ్వు మేనేజ్ మెంట్ కోటాలో వచ్చి సిరిసిల్ల ఎమ్మెల్యే అయ్యి మంత్రి అయ్యావురేవంత్ రెడ్డి ఇండిపెండెంట్ గా జెడ్పిటీసీగా,ఎమ్మెల్సీగా గెలిచారు.రెండు సార్లు ఎమ్మెల్యేగా,ఒకసారి ఎంపీగా గెలిచి ఇప్పుడు సీఎం అయ్యారుమెరిట్ కోటా,పేమెంట్ కోటా, మేనేజ్ మెంట్ కోటా ఎవరిదో తెలంగాణ ప్రజలకు తెలుసు కేటిఆర్పీసీసీ అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి అయిన తర్వాతనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందిఎప్పుడు అధికారం మాకే ఉంటుంది అని బిఆర్ఎస్ హయాంలో నియంత పాలన చేశారుమిమ్మల్ని 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఓడించి ఇంటికి పంపారు2029 అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేతిలో మీకు ఓటమి తప్పదుకేటీఆర్ కు దమ్ముంటే రేవంత్ రెడ్డి ఛాలెంజ్ ను స్వీకరించాలికేటీఆర్ ఐరెన్ లెగ్ వర్కింగ్ ప్రెసిడెంట్2024 పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి గుండు సున్నా వచ్చిందిహైదరాబాద్ లో నేను ఏదో పొడిచానని చెప్పుకున్న కేటీఆర్ ను కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు ఓడగొట్టారుకేటిఆర్ పిచ్చి ఆలోచనలు మానుకోవాలినిర్మాణత్మక ప్రతిపక్ష పార్టీ పాత్రను బిఆర్ఎస్ పోషించాలికేసీఆర్ ను అసెంబ్లీకి తీసుకుని రా కేటీఆర్కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే ప్రధాన ప్రతిపక్ష నేత దాను కేటీఆర్ తీసుకోవాలి.ప్రభుత్వానికి సలహాలు,సూచనలు ఇవ్వాలి

## ఓ వైపు బంగ్లాదేశ్.. మరో వైపు పాకిస్తాన్

బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు షేక్ ముజిబుర్ రెహమాన్ పాకిస్తాన్ విషయంలో చాలా కఠినంగా ఉండేవారు.బంగ్లాదేశ్‌ను గుర్తించకపోవడంతో పాకిస్తాన్ అధ్యక్షుడు జుల్ఫికార్ అలీ భుట్టోతో మాట్లాడేందుకు షేక్ ముజిబుర్ రెహమాన్ నిరాకరించారు.పాకిస్తాన్ మొదట బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని తిరస్కరించింది.తర్వాతి రోజుల్లో పాకిస్తాన్ వైఖరి మారింది.1974 ఫిబ్రవరిలో ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కాన్ఫరెన్స్ సమ్మిట్ లాహోర్‌లో జరిగింది.జుల్ఫికార్ అలీ భుట్టో అప్పుడు ప్రధానమంత్రిగా ఉన్నారు.ముజిబుర్ రెహమాన్‌కు అధికారిక ఆహ్వానాన్ని పంపించారు. ముజిబ్ మొదట హాజరు కావడానికి నిరాకరించినా తరువాత అంగీకరించారు.పాకిస్తాన్ 1974 ఫిబ్రవరి 22న బంగ్లాదేశ్‌ను గుర్తించింది. భుట్టో ఈ గుర్తింపును 'ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కాన్ఫరెన్స్'లో ప్రకటించారు."అల్లా కోసం మా దేశ పౌరుల తరఫున మేం బంగ్లాదేశ్‌ను దేశంగా గుర్తిస్తున్నాం. రేపు ఒక ప్రతినిధి బృందం వస్తుంది. 7 కోట్ల మంది ముస్లింల తరఫున మేం వారిని ఆలింగనం చేసుకుంటాం" అని జుల్ఫికార్ అలీ భుట్టో అన్నారు.అయినప్పటికీ రెండు దేశాల మధ్య సంబంధాలు పూర్తిస్థాయిలో దారినపడలేదు.కానీ, ఇప్పుడు సుమారు 52 ఏళ్ల తరువాత రెండు దేశాల మధ్య పరిస్థితులు మారుతున్నట్లు కనిపిస్తున్నాయి.షేక్ హసీనా అధికారం కోల్పోయిన తర్వాత బంగ్లాదేశ్, పాకిస్తాన్ మధ్య చారిత్రక దూరం తగ్గుతున్నట్లు కనిపిస్తోంది.బంగ్లాదేశ్‌లో ఇంక్విలాబ్ మంచ్ నాయకుడు ఉస్మాన్ హాదీ డిసెంబర్ 18న మరణించారు.డిసెంబర్ 12న ఢాకాలో గుర్తు తెలియని దుండగులు ఆయనపై కాల్పులు జరిపారు.గతవారం.. బంగ్లాదేశ్‌లో ఫ్యాక్టరీ కార్మికుడైన హిందూ యువకుడిని ఒక గుంపు కొట్టి చంపింది.ఈ సంఘటన తర్వాత భారత్- బంగ్లాదేశ్ సంబంధాల్లో ఉద్రిక్తత పెరిగింది. ఆ తర్వాతి పరిణామాలతో రెండు దేశాల మధ్య వీసా సేవలను తాత్కాలికంగా నిలిపివేశారు.డిసెంబర్ 20న, పాకిస్తాన్ జమాత్ ఏ ఇస్లామీ మాజీ అధ్యక్షుడు అమీర్ సిరాజ్-ఉల్ హక్ బంగ్లాదేశ్ యువతను ప్రశంసిస్తూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ పెట్టారు."బంగ్లాదేశ్‌లోని విద్యావంతులు, ధైర్యవంతులైన యువత అఖండ భారత్ అనే ఆలోచనను ధ్వంసం చేసింది. భారత్ ఈ ప్రాంతంలో అస్థిరతను సృష్టిస్తోంది. కెనడా, పాకిస్తాన్ తర్వాత బంగ్లాదేశ్‌లో భారత్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ, హత్యలు చేస్తోందనే ఆరోపణలు వచ్చాయి" అని ఆయన అందులో రాశారు.ఉస్మాన్ హాదీ హంతకులు భారత్‌లో తలదాచుకున్నారని బంగ్లాదేశ్‌లోని సోషల్ మీడియాలో వదంతులు వ్యాపించాయి.అయితే దీనిపై బంగ్లాదేశ్ పోలీసులు కానీ, ప్రభుత్వం కానీ అధికారికంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.రెండు దేశాల్లోనూ సామాజిక మాధ్యమాల్లో విస్తరిస్తున్న వదంతులు భారత్- బంగ్లా మధ్య దౌత్య సంబంధాలపై ప్రభావం చూపుతున్నాయి.బంగ్లాదేశ్‌లోని భారత్ దౌత్య కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి.హిందూ యువకుడి హత్యను నిరసిస్తూ దిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం ఎదుట ఆందోళన జరిగింది.భారత్‌కు వ్యతిరేకంగా బంగ్లాదేశ్ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై భారత విదేశీ వ్యవహారాల శాఖ డిసెంబర్ 17న స్పందించింది"బంగ్లాదేశ్‌లో ఇటీవలి కొన్ని సంఘటనలకు సంబంధించి ఛాందసవాద శక్తులు చేసిన తప్పుడు వాదనలను మేం తిరస్కరిస్తున్నాం. అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ఈ సంఘటనలపై సమగ్ర దర్యాప్తు చేపట్టకపోవడం లేదా భారతదేశంతో ఎలాంటి నిర్దిష్ట ఆధారాలను పంచుకోకపోవడం దురదృష్టకరం" అని తన ప్రకటనలో పేర్కొంది.గతేడాది ఆగస్టులో షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి పారిపోయి భారత్ వచ్చినప్పటి నుంచి పాక్- బంగ్లాదేశ్ సంబంధాలు మెరుగవడం మొదలైంది.పాక్- బంగ్లాదేశ్ మధ్య దూరం నిరంతరం తగ్గుతున్నట్లు కనిపించే అనేక సంఘటనలు జరిగాయి.1971లో బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం తర్వాత నిరుడు నవంబర్‌లో పాక్- బంగ్లా మధ్య తొలిసారి నేరుగా సముద్ర వాణిజ్యం జరిగింది.గతంలో రెండు దేశాల మధ్య సముద్ర వాణిజ్యం సింగపూర్ లేదా కొలంబో ద్వారా జరిగేది."పాకిస్తాన్‌లోని కరాచీ నుంచి బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్ ఓడరేవుకు నేరుగా కార్గో నౌక చేరుకోవడం ఇదే తొలిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ఇది కీలకమైన ముందడుగు" అని బంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ హై కమిషన్ ఒక ప్రకటనలో పేర్కొంది.బంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ హైకమిషనర్ సయ్యద్ అహ్మద్ మరూఫ్ నిరుడు నవంబర్ 6న "పాకిస్తాన్‌లోని బంగ్లాదేశ్ పౌరులకు ఉచితంగా వీసాలు ఇస్తాం. వారి వీసా దరఖాస్తులపై 48 గంటల్లోపు నిర్ణయం తీసుకుంటాం. వారు చేయాల్సిందల్లా వెబ్‌సైట్‌లో సమాచారాన్ని అందించడమే. వీసాలలో వ్యాపార, పర్యటక వీసాలున్నాయి. టూరిస్టు వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారు రిటర్న్ టికెట్, వసతి గురించి సమాచారం అందిస్తే చాలు" అని చెప్పారు.షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిన తర్వాత బంగ్లాదేశ్ జమాత్ ఏ ఇస్లామీ కీలకమైన రాజకీయ శక్తిగా ఎదుగుతున్నట్లు కనిపిస్తోంది.పాకిస్తాన్ జమాత్ ఏ ఇస్లామీ, బంగ్లాదేశ్ జమాత్ ఏ ఇస్లామీ మధ్య సైద్ధాంతిక సారూప్యత ఉంది. బంగ్లా విముక్తి యుద్ధంలో భారత్ పాత్రను జమాత్ ఏ ఇస్లామీ ప్రశ్నిస్తోంది.షేక్ హసీనా నిష్క్రమణ తర్వాత ఢాకాలోని బంగ్లాదేశ్ విముక్తి యుద్ధానికి చెందిన చారిత్రక వారసత్వంపై దాడులు, విధ్వంసం జరిగాయి.బంగ్లాదేశ్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రెహమాన్ ఇంటిపై దాడి జరిగింది.ముహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి బంగ్లాదేశ్ జమాత్ ఏ ఇస్లామీ మద్దతు ఇస్తోంది."1971లో మా వైఖరి సూత్రప్రాయంగా ఉంది. భారత్ ప్రయోజనాల కోసం మేం స్వాతంత్ర్యం కోరుకోలేదు. పాకిస్తాన్ మాకు ఓటుహక్కు కల్పించాలని కోరుకున్నాం. అలా జరిగి ఉండకపోతే చాలా దేశాల మాదిరే గెరిల్లా యుద్ధంతో స్వాతంత్ర్యం సిద్ధించేది" అని 2025 ఫిబ్రవరిలో బంగ్లాదేశ్ వార్తా వెబ్‌సైట్ ప్రథమ్ అలోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బంగ్లాదేశ్ జమాత్ ఏ ఇస్లామీ చీఫ్ షఫీకుర్ రెహమాన్ చెప్పారు."మనం ఎవరి ద్వారా అయినా స్వాతంత్ర్యం పొందితే, లేదంటే ఎవరి తరఫునైనా స్వాతంత్ర్యం పొందితే అది ఒక భారాన్ని వదిలించుకుంటూ మరో భారాన్ని మోయడం ప్రారంభించినట్లవుతుంది. 53 ఏళ్లుగా బంగ్లాదేశ్ విషయంలో ఇది నిజం కాదా? ఒక పార్టీని ఇష్టపడని దేశం మాట మేమెందుకు వినాలి? ఆ దేశం కోరుకోక పోతే మేం అధికారంలోకి రాకూడదా? ఒక స్వతంత్ర దేశంలో ఇలాంటి పరిస్థితి ఉండాలా? ఇదంతా వినడానికి ఇకపై బంగ్లాదేశ్ యువత ఏ మాత్రం సిద్ధంగా లేదు" అని ఆయన అన్నారు.బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితుల వల్ల భారత్‌కు ముప్పు పెరగవచ్చని ఆయన అన్నారు. 54 ఏళ్ల వాజీద్ అమెరికాలో నివసిస్తున్నారు."ఇది భారతదేశానికి తీవ్ర ఆందోళన కలిగించే విషయం. అవామీ లీగ్ ప్రభుత్వం భారతదేశ తూర్పు సరిహద్దులను అన్ని ఉగ్రవాద కార్యకలాపాల నుంచి సురక్షితంగా ఉంచింది.బంగ్లాదేశ్‌తో వేగంగా క్షీణిస్తున్న సంబంధాలు భారతదేశానికి మూడు వైపులా సవాలును విసురుతున్నాయి. 4వేల కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో చొరబాటు ముప్పు పెరుగుతుంది. భారత వ్యతిరేక శక్తులు సరిహద్దు వెంబడి స్థావరాలను ఏర్పాటు చేసుకునే ప్రమాదం ఉంది" అని జాకబ్ రాశారు.భారతదేశం, బంగ్లాదేశ్ మధ్య ఉద్రిక్తతలను పాకిస్తాన్, చైనా ఆసరాగా చేసుకుంటున్నాయి. బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ జోక్యం పెరిగింది. ఈ ఏడాది జూన్‌లో చైనాలోని కున్మింగ్‌లో చైనా ఉప విదేశాంగ మంత్రి సున్ వీడాంగ్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ విదేశాంగ కార్యదర్శుల మధ్య జరిగిన త్రైపాక్షిక సమావేశం భారతదేశానికి ఆందోళనకర సూచన. దీని తర్వాత 2024 చివరిలో పాకిస్తాన్ నేవీకి చెందిన నౌక చిట్టగాంగ్ పోర్టుకు వచ్చింది. ముహమ్మద్ యూనస్ ప్రభుత్వం చైనాతో తన బంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది" అని ఆయన తన కథనంలో రాశారు."ఏ కోణం నుంచి చూసినా, ప్రస్తుత పరిస్థితి భారతదేశానికి ఉపయోగకరంగా లేదు. ఈ ఉద్రిక్తత బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాలను మరింత దెబ్బతీస్తుంది. భారతదేశంతో పేలవమైన సంబంధాలు బంగ్లాదేశ్‌కు మరింత హాని కలిగిస్తాయని భావించడం తప్పుడు అంచనా కావచ్చు" హేపీమోన్ జాకబ్ రాశారు.షేక్ హసీనా 2024 ఆగస్టు నుంచి భారతదేశంలో నివసిస్తున్నారు. హసీనాకు బంగ్లాదేశ్‌లో మరణశిక్ష విధించారు.షేక్ హసీనాను అప్పగించాలని భారతదేశాన్ని బంగ్లాదేశ్‌లోని మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం కోరుతోంది.కానీ భారత ప్రభుత్వం ఈ డిమాండ్‌ను అంగీకరించలేదు. దీనిపై బంగ్లాదేశ్ ప్రభుత్వం పదేపదే తన అసంతృప్తిని

# బాధ్యతలు స్వీకరించిన 12 మంది జోనల్ అధికారులు















హైదరాబాద్ 26, డిసెంబర్ 2025:గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లో ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 12కు పెంచుతూ తుది నోటిఫికేషన్ విడుదల చేసిన అనంతరం 12 జోన్లకు జోనల్ కమిషనర్ లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో శుక్రవారం సంబంధిత అధికారులు జోనల్ కమిషనర్ లుగా బాధ్యతలు చేపట్టారు.జీహెచ్ఎంసీ కమిషనర్ సమక్షంలోరాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ గా అనురాగ్ జయంతి, గోల్కొండ జోనల్ కమిషనర్ గా జి ముకుందరెడ్డి బాధ్యతలు స్వీకరించారు.కూకట్ పల్లి జోనల్ కమిషనర్ గా అపూర్వ్ చౌహాన్, శంషాబాద్ జోనల్ కమిషనర్ గా కె.చంద్రకళ , ఉప్పల్ జోనల్ కమిషనర్ గా రాధికా గుప్తా, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్గా రవి కిరణ్ , ఖైరతాబాద్ జోనల్ కమిషనర్గా ప్రియాంక అల , మల్కాజ్ గిరి జోనల్ కమిషనర్గా సంచిత్ గంగ్వార్, శేరిలింగంపల్లిజోనల్ కమిషనర్ గా బోర్కడే హేమంత్ సహదేవ్ రావు,కుత్బుల్లా పూర్ జోనల్ కమిషనర్ గా సందీప్ కుమార్ ఝా, ఎల్ బి నగర్ జోనల్ కమిషనర్ గా హేమంత్ కేశవ్ పాటిల్, చార్మినార్ జోనల్ కమిషనర్ గా ఎస్ శ్రీనివాస్ రెడ్డి లు బాధ్యతలు చేపట్టారు. .నూతనంగా బాధ్యతలు చేపట్టిన జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్లను జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ అభినందించారు.×జీహెచ్ఎంసీ వార్డుపునర్విభజనకు సంబంధించి తుది నోటిఫికేషన్ విడుదల×జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన సంబంధించి తుది నోటిఫికేషన్ ను గురువారం విడుదల అయ్యింది.వార్డుల సంఖ్యను 300కు పెంచుతూ నోటిఫికేషన్ జారీ అయింది. జీహెచ్ఎంసీ లో ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 12కు పెంచారు. ప్రస్తుతం 30 ఉన్న సర్కిళ్లను 60కి పెంచారు. జీహెచ్ఎంసీలో కొత్త జోన్లుగా ఉప్పల్, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, శంషాబాద్, గోల్కొండ, రాజేంద్రనగర్ ఏర్పడ్డాయి. సర్కిల్ కార్యాలయాల్లో కొత్త జోన్ కార్యాలయాలను ఏర్పాటు చేశారు.గోల్కొండ జోనల్ కమిషనర్ కార్యాలయంను అబిడ్స్ లో ఏర్పాటు చేశారు.

# ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి..

ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయనీ ,నిర్మాణ పనులు 200 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేపడుతున్నామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ పేర్కొన్నారు. 4 వేల టన్నుల గ్రానైట్ పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసే 7,000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మ నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు. శుక్రవారం ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ



కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఎన్నడూ లేనివిధంగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఇందులో ప్రధానంగా వనదేవతల గద్దెల విస్తరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందనీ ఈ పనులకే రూ.101 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు.పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పూజారుల సంఘం అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం

సైతం పకృతి సిద్ధాంతాన్ని ఆచరించామని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఒకే వరుస క్రమంలో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని మంత్రి తెలిపారు.చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నామని భక్తులందరూ విజయవంతనికి కృషి చేయాలని సహకరించాలని కోరారు.ఆదివాసిల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ ప్రతి నిర్మాణం చేపడుతున్నామని సంస్కృతి ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఆదివాసి పూజార్ల సంఘం ప్రతినిధుల

**కనివిని ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మమహా జాతర నిర్వహ**

**శాశ్వతంగా 200 ఏళ్ళు నిలిచేలా సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులు.**

**,మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి..**

**ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట..**

**ప్రతి నిర్మాణంలో సంస్కృతికి ప్రతిబింబించేలా చర్యలు.**

**.సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం ఆమోదంతోనే ముందుకెళ్తున్నాం..**

**పనులు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం..**

**930 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంధాల్లోని విశేషాలకు శిల్ప రూపం..**

ఆమోదంతోనే పునర్నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. చరిత్రలో సుమారు 250 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడకుండా పనులు చేపట్టేలా ప్రతినిత్యం సమీక్షిస్తున్నామని నిత్యం మంత్రుల బృందం

రెడ్డి పాదయాత్ర సందర్భంగా మేడారం సందర్శించారని తెలిపారు. ఆ సమయంలో ప్రజలు ఆదివాసీలు ఆలయాన్ని విస్తరించాలని కోరగా అధికారంలోకి రాగానే తప్పకుండా ఆలయాన్ని పునర్నిర్మిస్తామని మాట ఇచ్చి నేడు నిలుపుకుంటున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి 251 కోట్లు మంజూరు చేశారని మేడారం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని పనులను వేగవంతం చేస్తున్నారని నిత్యం నిర్మాణం పనులను సమీక్ష చేస్తున్నారని చెప్పారు.

గత ప్రభుత్ హాయంలో తాత్కాలిక పనుల పేరిట నిధులను ఖర్చు ఇప్పుడు అలా కాకుండా ప్రభుత్వం పక్కా పకడ్బందీ వ్యూహంతో శాశ్వతంగా నిర్మాణ పనులు చేపడుతున్నదని చెప్పారు. చరిత్రలోనే కనివీని



రాతితో పునర్నిర్మిస్తున్నామని. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుందన్నారు. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలుంటాయి అని వివరించారు గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం ఉంటుంధని తెలిపారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.శిలలపై ఆదివాసీల సంస్కృతి పెద్దపీట

పేర్కొన్నారు గద్దెల ప్రాంగణానికి సమీపంలో ఇదివరకు ఉన్న చెట్లను దాదాపు తొలగించకుండానే అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వనదేవతల పూజల్లో విశిష్టత కలిగిన బండారి, మర్రి, వెదురు, బూరుగ, వేప, ఇప్ప, కస్తు వంటి 12 రకాల చెట్లు, 140 రకాల ఆయుర్వేద మొక్కలు నాటనున్నామని పేర్కొన్నారు.పనుల వేగ పంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష..మేడారం ఆలయంలో పునర్నిర్మాణ పనులు వేగవంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తున్నది. పనులను పరిశీలిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నది. పనుల్లో పూర్తి నాణ్యత పాటించేలా





పునర్ నిర్మాణం పనులు పరిశీలించేందుకు హైదరాబాదు నుంచి మీడియా ప్రతినిధుల బృందం వచ్చింది. సమ్మక్క సారలమ్మ చరిత్ర ,పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను మీడియా బృందానికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూమేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను ఈసారి కొత్త రూపుతో.. వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి ఎప్పుడూ

జరిగిందని, ఒకే లైన్లో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాక్ష్మయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వం లో ఆదివాసులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నారని తెలిపారు. సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో



పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేస్తూ పనులు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయని త్వరలో పూర్తికానున్నాయని. తెలిపారు గతంలో రేవంత్

ఎరుగని రీతిలో ఈ దఫా సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నామని భక్తులంతా సహకరించాలని పేర్కొన్నారు. గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా

వేస్తున్నాం..శిలలపై ఆదివాసుల సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలుగా, బొమ్మలుగా వివరించారు. ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు చెక్కించామని పేర్కొన్నారు. దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల బొమ్మలుంటాయని పేర్కొన్నారు. డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 250 మంది శిల్పులు పనిచేశారనీ, స్థపతులు ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ మోతీలాల్ పర్యవేక్షిస్తున్నారనీ చెప్పారు సమ్మక్క-సారలమ్మ ఆర్కియాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్కు చెందిన 15 మంది విద్యార్థులు ఈ చిత్రాల రూపకల్పనలో సాయం అందించారని

ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఏది అవసరం పడిన వెంటనే తెప్పిస్తున్నారు. అధికారుల పురమయిస్తూ పనులు వేగవంతానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ప్రతి రోజు పనుల వేగవంతం పై అడిగి తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం పనులు తుది దశలో ఉన్నాయి. త్వరలో అన్ని పనులు పూర్తీ అవుతాయి.మంత్రుల బృందాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అధికారులకు ఆదేశాలిస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారు. ఈసారి సమ్మక్క సారలమ్మ జాతరను బ్రహ్మాండంగా విజయవంతం చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. మంత్రుల బృందం ప్రతిరోజు పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నది.

## జనవరి 7వ తేదీ నుండి అండర్ -19 రాజీవ్ గాంధీ ఆల్ ఇండియా క్రికెట్ ఛాంపియన్షిప్ పోటీలు ప్రారంభం




**అంబర్పేట్ ప్రజాబలంప్రతినిధి:** క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ శ్రీ వి హనుమంతరావు గారు మాట్లాడుతూ గత 18 సంవత్సరాల నుండి శ్రీ స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జ్ఞాపకార్థం క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాదులో అండర్ -19 చండీగఢ్లో అండర్ -17 చెన్నైలో అండర్ -15 క్రికెట్ ఛాంపియన్షిప్ ను నిర్వహిస్తున్నానని తెలిపారు ఈ టోర్నమెంట్లో 4 దేశాలు 10 రాష్ట్రాలు పాల్గొంటున్నయని తెలిపారు ఎల్బీ స్టేడియం విజయ్ ఆనంద్ గ్రౌండ్ అత్తాపూర్ అంబర్పేట్ వాటర్ వర్క్స్ గ్రౌండ్ లో క్రికెట్ ఛాంపియన్షిప్ జనవరి 7 తారీఖు తేదీ నుండి 10 తారీకు వరకు జరుగుతుందని తెలిపారు ఫైనల్ పోటీలు ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులకు బహుమతులని ప్రధానం చేస్తారని తెలిపారు ఈ టోర్నీలో శ్రీలంక,దుబాయ్, మలేషియా, నేపాల్, తమిళనాడు, మహారాష్ట్ర, చెన్నై,బీహార్,విదర్భ, కర్ణాటక, బెంగళూర్, తెలంగాణ,క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా,మరియు హైదరాబాద్,జట్లు పాల్గొంటాయని చైర్మన్ శ్రీ.వి హనుమంతరావు గారు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆది అవినాష్ జనరల్ సెక్రెటరీ మరియు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శంభుల శ్రీకాంత్ గౌడ్ ఆర్ లక్ష్మణ్ యాదవ్ ప శీజలా జ్ఞానేశ్వర్ గౌడ్ పి నారాయణస్వామి,పంజాల ధనంజయ గౌడ్ సద్గురు శ్రీధర్ గౌడ్ నేమూరి మహేందర్ షకీల్ కుంకుమ మన్మోహన్ తదితరులు పాల్గొన్నారు తెలిపారు

# మేకపాటి స్థానంలో కొత్త నేత

నెల్లూరు, డిసెంబర్ 26, జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా చాలా కుటుంబాలు అండగా నిలిచాయి. ముఖ్యంగా రెడ్డి సామాజిక వర్గం నేతలు తమ సొంత పార్టీలను వదిలి జగన్మోహన్ రెడ్డి వెంట అడుగులు వేశారు. కానీ ఆ పార్టీలో అనుకున్న స్థాయిలో గుర్తింపు సాధించుకోలేకపోయారు. దీంతో ఒక్కొక్కరు బయటకు వెళ్ళిపోయారు. ఇప్పుడు మరో పొలిటికల్ ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అటు జగన్మోహన్ రెడ్డి సైతం ఆ ఫ్యామిలీని లైట్ తీసుకోవడంతో ఇక పార్టీలో ఉండడం భావ్యం కాదని భావిస్తున్నట్లు సమాచారం. వారి స్థానంలో ప్రత్యామ్నాయ నేతను బరిలోదించేందుకు అప్పుడే అన్వేషణ ప్రారంభించారట జగన్మోహన్ రెడ్డి. దీంతో ఆ ఫ్యామిలీ వ్యాపార కార్యకలాపాలకు పరిమితమైంది. ఎన్నికల ముంగిట ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని చూస్తోంది.కాంగ్రెస్ పార్టీని విభేదించి జగన్మోహన్ రెడ్డి సొంతంగా పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. ఆ సమయంలోనే నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి ఫ్యామిలీ చేరింది. మేకపాటి రాజమోహన్ రెడ్డి సీనియర్ పొలిటీషియన్. 1989 నుంచి ఆయన ఎంపీ గానే పోటీ చేస్తూ గెలుస్తూ వచ్చారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు ఎంపీ పదవిని వదులుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. 2012 ఉప ఎన్నికల్లో గెలిచారు కూడా. 2014 ఎన్నికల్లో సైతం ఆయనే సత్తా చాటారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి. అయితే 2019 ఎన్నికల్లో ప్రత్యక్ష రాజకీయాల నుంచి పక్కకు తప్పుకున్నారు. ఆయన బదులు కుమారుడు గౌతమ్ రెడ్డి రంగంలోకి వచ్చారు. జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహిత నేత గౌతమ్ రెడ్డి. ఆయన వల్లే ఆ ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరింది. 2019 ఎన్నికల్లో గౌతంరెడ్డి అసెంబ్లీకి పోటీ చేసి గెలిచారు. జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్నారు. అయితే 2022లో చనిపోయారు గౌతమ్ రెడ్డి. ఆయన స్థానంలో తమ్ముడు విక్రమ్ రెడ్డి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ జగన్ మంత్రిగా అవకాశం ఇవ్వలేదు. అప్పటినుంచి మేకపాటి ఫ్యామిలీలో ఒక రకమైన అసంతృప్తి ఉన్నట్లు తెలుస్తోంది.గత ఎన్నికలకు ముందు మేకపాటి రాజమోహన్ రెడ్డి సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. దీంతో మేకపాటి రాజమోహన్ రెడ్డి తో పాటు ఆయన కుమారుడు విక్రమ్ రెడ్డికి టికెట్ ఇచ్చారు జగన్. అయితే నెల్లూరు జిల్లాలో నేతలంతా బయటకు వెళ్లిపోవడంతోనే జగన్ మేకపాటి ఫ్యామిలీకి రెండో టిక్కెట్ కల్పించారు. కానీ 2024 ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రాజమోహన్ రెడ్డి కి ప్రాధాన్యత తగ్గించారు జగన్మోహన్ రెడ్డి. ఈ నేపథ్యంలో వ్యాపారాలు పై దృష్టి పెట్టింది మేకపాటి ఫ్యామిలీ. ఇటీవల నెల్లూరు వచ్చిన రాజమోహన్ రెడ్డి పార్టీ అధినేత తీరు మార్చుకోవాలని సూచిస్తూ విలువైన సలహాలు ఇచ్చారు. అయితే దీనిని సానుకూలంగా తీసుకోకుండా ప్రతికూలంగా తీసుకున్నట్లు తెలుస్తోంది జగన్మోహన్ రెడ్డి. అందుకే ఆయన స్థానంలో టిడిపిలో ఉన్న ఒక బడా నేతను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం టిడిపిలో ఎంపీగా ఉన్న ఓ నేతను నెల్లూరుకు రప్పించి ఎంపీగా పోటీ చేయించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. అతని కుమారుడికి అసెంబ్లీ టికెట్ ఇస్తానని కూడా ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. మొత్తానికైతే ఈ పరిస్థితులు చూస్తుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆ సీనియర్ నేత దూరమైనట్టే.

# రచ్చకెక్కుతున్న టిక్కెట్ రేసు

విజయవాడ, డిసెంబర్ 26, ఏపీలో ఎన్నికలకు ఇంకా మూడేళ్ల టైముంది. కానీ ఇప్పటినుంచే కొన్ని నియోజకవర్గాల్లో టికెట్ రేసు రచ్చకెక్కుతోంది. మరీ ముఖ్యంగా టీడీపీలో టికెట్ ఫైట్ మామూలుగా లేదు. గత ఎన్నికల్లోనే దాదాపు 50 మంది నేతలు టికెట్ త్యాగం చేయాల్సి వచ్చింది. ఇందులో 20 మంది వరకు సీనియర్ లీడర్లు పార్టీ గెలుపు కోసం..పొత్తుల్లో సీటును వదులుకోవాల్సి వచ్చింది.మరికొన్ని చోట్ల యువనేతలకు నామినేటెడ్ పోస్టుల హామీ ఇచ్చి టికెట్ రేస్ నుంచి తప్పించారు. ఇంకొందరు వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరుగుతుందని..అప్పుడు కచ్చితంగా టికెట్ ఇస్తామని హామీ ఇచ్చారు. కట్ చేస్తే అసెంబ్లీ సీట్ల పెంపుపైన స్పష్టత వచ్చింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీలో 50, తెలంగాణలో 34 అసెంబ్లీ సీట్లు పెరగాల్సి ఉంది. ఒక్కో పార్లమెంట్ స్థానం పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లు పెరగాలి. కానీ 2029 ఎన్నికల్లోపే అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన పూర్తి కాదని కేంద్రం క్లారిటీ ఇచ్చింది.అయితే 2026లో జనగణన చేపడుతుంటంతో ఇప్పుడు అసెంబ్లీ స్థానాల పెంపు చేయకుండా..సెన్సెస్ పూర్తయిన తర్వాత డీలిమిటేషన్ చేయాలని డిసైడ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వచ్చే అసెంబ్లీ, లోక్సభ ఎన్నికలు పాత నియోజకవర్గాలతోనే జరుగనున్నాయి. 2029 ఎన్నికల నాటికి అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని ఆశపడ్డ పార్టీలకు, రాజకీయ నేతలకు బిగ్ షాక్ ఇచ్చినట్లు అయింది. 2024లో కూటమిలో భాగస్వామి అయిన టీడీపీ తమ నేతలకు సీట్లు సర్దుబాటు చేసేందుకు నానా అవస్థలు పడింది.గత ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు చేసేందుకు చివరి క్షణం వరకు బుజ్జగింపులు, సామాజిక సమీకరణాలు, పార్టీలో సీనియర్లకు హామీలు చాలా ప్రాసెస్ నడిచింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యత్వాలు, నామినేటెడ్ పోస్టులతో పాటు పార్టీ పదవుల పంపకం కూడా టీడీపీ హైకమాండ్‌కు ఇబ్బందికరంగా మారింది.టీడీపీకి పట్టు ఉండి..లీడర్ స్ట్రాంగ్‌గా ఉన్న చోటే జనసేన, బీజేపీ టికెట్ కోసం పట్టుబట్టడంతో..చాలా మంది తెలుగు తమ్ముళ్లు సీటు త్యాగం చేశాయి. అధికారంలోకి వస్తే ఏదో పదవి దక్కుతుందని ఆశపడి..ఇప్పటికి ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లోపు అసెంబ్లీ సీట్ల పెంపు అయ్యే పని కాదన్న క్లారిటీ వచ్చింది.టీడీపీ హైకమాండ్‌కు ఇప్పటినుంచే గుబులు మొదలైందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. గత ఎన్నికలప్పుడే.. గెలుస్తున్నాం.. అధికారంలోకి వచ్చాక అన్ని విధాలుగా మిమ్మల్ని స్యాటిస్పై చేస్తామని కింద మీద పడి హామీ ఒప్పించి టికెట్ త్యాగానికి ఒప్పించారు. ఈ సారి టికెట్ల కేటాయింపు ఎలా.? అసలే ఐదేళ్లు పవర్‌లో ఉంటాం. పైగా అసంతృప్తులు, లీడర్ల వర్గపోరు ఉండనే ఉంది. వచ్చే ఎన్నికల్లో టికెట్ల కేటాయింపునకు ఇవన్నీ అడ్డంకిగా మారనున్నాయి. ఏం చేసేదని ఇప్పటినుంచే ఆలోచనలో పడిందట టీడీపీ అధిష్టానం.చాలాచోట్ల కూటమిలో వర్గపోరు నడుస్తోంది. స్టార్టింగ్లో కాస్త రచ్చకెక్కిన లీడర్లంతా...అధినేతల ఆదేశాలతో..సర్దుకోకపోయినా..గొడవ అయితే పడట్లేదు. కలిసి పనిచేయడం కూడా అంతంత మాత్రమే. ఇలాంటి పరిస్థితులున్న వేళ..అసెంబ్లీ ఎన్నికల టికెట్ రేసు..ఇప్పటినుంచే కొన్ని నియోజకవర్గాల్లో కాక రేపుతోంది. అక్కడక్కడ తెలుగు తమ్ముళ్లే తగవ పడుతుంటే..మరికొన్ని చోట్ల, జనసేన, బీజేపీ నేతలతో టీడీపీ నేతలకు టికెట్ ఫైట్ నడుస్తోంది. ఎన్నికల టైమ్ వచ్చే సరికి టికెట్ రేసు, ఆశావహుల ప్రయత్నాలు జోరందుకోవడం ఖాయం. ఇప్పటినుంచే ప్రత్యామ్నాయం ఆలోచించడం..సాధ్యమైనంత వరకు లీడర్లకు టికెట్‌పై క్లారిటీ ఇవ్వడం వంటివి టీడీపీ అధిష్టానం మదిలో ఉన్న అస్త్రాలుగా చెబుతున్నారు. గత ఎన్నికల్లో టికెట్ దక్కని వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వడంతో పాటు..కొందరిని పార్టీ పొలిట్ బ్యూరోలోకి.. మరికొందరిని జిల్లా పార్టీ అధ్యక్ష పగ్గాలు..ఇంకొందర్ని ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులుగా పంపించాలనేది బాబు ఆలోచనగా చెబుతున్నారు. సీట్ల సర్దుబాటు విషయంలో వచ్చే సవాళ్లను టీడీపీ అధిష్టానం ఇంకా ఎలా ఫేస్ చేయబోతోందో వేచి చూడాలి మరి.

# పరకామణి, కల్తీ నెయ్యి, పట్టు శాలువాలు,

## గోవిందరాజు స్వామి టెంపుల్.. ఈ ఏడాదంతా తిరుపతి చుట్టే ఇలా..!

తిరుమల, డిసెంబర్ 26, ఏడుకొండల వాడు, వడ్డీకాసుల వాడు..కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి సన్నిధిలో..నిత్యం ఏదో ఒక ఇష్యూ సంచలనం సృష్టిస్తూనే ఉంది. ఇప్పటికే కల్తీ నెయ్యి, పరకామణి చోరీ ఎపిసోడ్ కొండంత వివాదంగా ఉండగా..ఈ మధ్యే పట్టు శాలువాల స్కామ్ అంటూ దుమారం లేచింది. ఈ ఇష్యూ అలా చల్లారిందో లేదో..ఇప్పుడు ఇంకో వివాదం వెలుగులోకి వచ్చింది. తిరుపతి గోవిందరాజస్వామి ఆలయ విమాన గోపురం బంగారు తాపడం పనులపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది.గోవిందరాజస్వామి ఆలయంలో 50 కిలోల బంగారం మాయం చేశారన్న ప్రచారం సెన్సేషనల్ అవుతోంది. విమాన గోపురం బంగారం తాపడం పనులకు గత ప్రభుత్వం 100 కిలోల బంగారం కేటాయించగా..అందులో 50 కేజీల గోల్డ్‌ను మాయం చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. 9 లేయర్లతో బంగారం తాపడం వేయాల్సి ఉండగా 2 లేయర్లే వేశారన్న టాక్ వినిపిస్తోంది. బంగారం తాపడం పనులు అసలు కాంట్రాక్టర్ కాకుండా సబ్ కాంట్రాక్టర్ నిర్వహించారన్న చర్చ జరుగుతోంది. ఆలయ గోపురంపై అప్పట్లో 30పైగా విగ్రహాలు ధ్వంసం చేసి బంగారం తాపడం పనులు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అవకతవకలపై చాలా సీక్రెట్‌గా విజిలెన్స్ విచారణ జరుగుతున్నట్లు తెలుస్తోంది.లేటెస్ట్ వ్యవహారంపై మరోసారి తిరుమల శ్రీవారి సెంట్రిక్‌గా తీవ్ర దుమారం నడుస్తోంది. గోవిందరాజస్వామి ఆలయ గోపుర తాపడం కోసం కేటాయించిన బంగారంలో గోల్‌మాల్ జరిగిందన్న ప్రచారం పొలిటికల్ కాంట్రవర్సీ అవుతోంది. ఇప్పటికే కల్తీ నెయ్యి ఎపిసోడ్ నేషనల్ టాపిక్ అయింది. దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసి..హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా చేసింది. ఆ తర్వాత పాత ఇష్యూ పరకామణి చోరీ కేసు కలకలం సృష్టించింది. ఫిర్యాదుదారుడు, సాక్షిగా ఉన్న ఆఫీసర్ అనుమానాస్పద మృతి చెందడంతో కూటమి వర్సెస్ వైసీపీ డైలాగ్ వార్‌కు దారితీసింది.ఇక శ్రీవారి పట్టువస్త్రాల స్కామ్ కూడా హాట్ టాపిక్ అయ్యింది. ఇప్పుడు గోవిందరాజస్వామి ఆలయ తాపడం వ్యవహారంతో మరోసారి తిరుమల చుట్టే చర్చ జరుగుతోంది. ఏడాది కాలంలోనే నాలుగు అంశాలు శ్రీవారి భక్తుల మనసును గాయపరిచాయి. కల్తీ నెయ్యి, పరకామణి కేసులో వైసీపీ నేతలు, అప్పటి టీటీడీ ఈవోలు అలిగేషన్స్ ఫేస్ చేస్తున్నారు. పట్టు శాలువాల వ్యవహారంలో విజిలెన్స్ దర్యాప్తు ఉత్కంఠ రేపుతోంది. గోవిందరాజ స్వామి ఆలయ గోపురం తాపడం తయారీలో..50 కిలోల బంగారం చోరీ అయినట్లు ప్రచారం జరుగుతుండటం సంచలనం సృష్టిస్తోంది. గత ప్రభుత్వంలో తిరుమలలో జరిగిన అక్రమాలన్నీ ఒక్కొక్కటి బయటికి తీస్తున్నామని కూటమి పెద్దలు చెప్తుంటే..ప్రతీదానికి వైసీపీకి లింకు పెట్టే కుట్ర చేస్తున్నారని ఫ్యాన్ పార్టీ లీడర్లు రివర్స్ అటాక్ చేస్తున్నారు. తమను హిందూ వ్యతిరేకులుగా చూపించి..లబ్ధి పొందే ప్రయత్నమే తప్ప..అసలు వాస్తవాలేంటో తేల్చడంలో ప్రభుత్వం ఫెయిల్ అయిందంటున్నారు వైసీపీ నేతలు. రూమర్స్, గాలి ప్రచారమే తప్ప..ఎక్కడా తప్పు జరిగినట్లు ప్రూవ్ చేయలేదని..ఏడాది కాలంలో కూటమి సర్కార్ గోబెల్స్ ప్రచారంతో నెట్టుకొస్తుందని ఫ్యాన్ పార్టీ లీడర్లు విమర్శిస్తున్నారు.ఇలా కల్తీ నెయ్యి, పరకామణి చోరీ కేసు, పట్టు శాలువాల స్కామ్..ఇప్పుడు గోవిందరాజస్వామి బంగారం ఇష్యూపై..పొలిటికల్ వార్ నడుస్తుంది. మరోవైపు శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతినడం ఆందోళన కలిగిస్తోంది. వరల్డ్ వైడ్‌గా ఎంతో పేరు ప్రతిష్టలు.. అన్నింటికి మించి కోట్లాది మంది భక్తుల విశ్వాసంగా ఉన్న శ్రీవారి సన్నిధిలో వరుస సంఘటనలు కలకలం రేపుతున్నాయి. గోవిందరాజస్వామి ఆలయ గోపురం బంగారం వ్యవహారం..ఎటు టర్న్ తీసుకుంటుందో..ఎవరి మెడకు ఉచ్చు బిగుసుకుంటుందో వేచి చూడాలి.

# బెజవాడలో 51 పంచాయితీల విలీనం

విజయవాడ, డిసెంబర్ 26, అమరావతి రాజధాని నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. రాజధాని లో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. మరోవైపు విజయవాడ, గుంటూరు నగరాలతో అమరావతిని కలుపుతూ అభివృద్ధి చేస్తారని అంతా భావించారు. కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వేరే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. అమరావతికి ఇంకా నగర రూపురేఖలు ఏర్పడకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయం ఆలోచిస్తోంది. పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు ఐటీ కంపెనీలను తీసుకురావాలన్న ఆలోచనతో ఉంది. అందుకే ఇప్పుడు విజయవాడ ను గుర్తించి గ్రేటర్ గా మార్చాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దాదాపు 75 గ్రామపంచాయతీలను విజయవాడ నగరపాలక సంస్థలో విలీన ప్రతిపాదన త్వరలో అమలు చేయనున్నట్లు సమాచారం. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ను గ్రేటర్ సివిక్ బాడీగా అప్గ్రేడ్ చేసేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు.విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తో పాటు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సీఎం చంద్రబాబు నాయుడు ను కలిసి మహా విజయవాడ ప్రతిపాదనలను అందించారు. దీంతో విజయవాడ మహానగరం ఆవిర్భావానికి అడుగులు పడినట్లు అయింది. 2017లో నగరపాలక మండలి 51 పంచాయితీల విలీనం ప్రతిపాదన చేయగా.. ఇప్పుడు ఆ జాబితాలో మరో 24 పంచాయితీలను చేర్చారు. దీంతో విజయవాడ ప్రస్తుత జనాభా 23.5 లక్షల నుంచి రెట్టింపు కానుంది. నగర పరిమాణం ఐదు రెట్లు పెరగనుంది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ఆమోదిస్తే విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రస్తుతం ఉన్న 61.8 చదరపు కిలోమీటర్ల నుంచి.. 500 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించి ఉంది.ఈ విలీన ప్రతిపాదనను ఏపీ ప్రభుత్వం ఆమోదిస్తే.. విశాఖపట్నందాటి రాష్ట్రంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ గా విజయవాడ అవతరించనుంది. అయితే ఈ విలీన ప్రతిపాదనను చాలామంది వ్యతిరేకిస్తున్నారు. విలీనం కాకుండా వికేంద్రీకరణ కావాలని కోరుతున్నారు. ఈ ప్రతిపాదనపై పౌర సంఘాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం విజయవాడ ఆంధ్రప్రదేశ్ లో రెండో అతిపెద్ద నగరంగా ఉంది. గ్రేటర్ ప్రస్తావన వచ్చినప్పుడల్లా కొన్ని వర్గాలు వ్యతిరేకించడం జరుగుతోంది. గతంలో హైదరాబాద్ విషయంలో కూడా ఇలానే జరిగింది. ప్రభుత్వం మాత్రం స్ట్రాంగ్ గా నిర్ణయించుకుంటే మాత్రం విజయవాడ గ్రేటర్ గా మారడం ఖాయం.తాజాగా విజయవాడను గ్రేటర్ సిటీగామార్చాలన్న ప్రతిపాదన వచ్చిన నేపథ్యంలో.. అమరావతిలో కలపాలన్న డిమాండ్ తెరమరుగు అయినట్టే. అయితే ఇప్పుడు రాష్ట్రానికి రాజధానికి దగ్గరగా ఒక నగరం అవసరం. ఐటీ పరిశ్రమలన్నీ విశాఖకు వెళ్ళిపోతున్నాయి. రాయలసీమలో తయారీ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయి. ఈ క్రమంలో అమరావతి రాజధాని లో ఎటువంటి పెట్టుబడులు లేవన్న విమర్శలు వస్తున్నాయి. అందుకే గ్రేటర్ విజయవాడ ప్రతిపాదనను ఆమోదించి.. మహానగరంలో పెట్టుబడులు ఆకర్షించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# ఫస్ట్ నుంచి ఇంటింటి సర్వే

ఒంగోలు, డిసెంబర్ 26, ఏపీలోని కూటమి ప్రభుత్వం పేద వర్గాల ప్రజలు, మహిళల ఆర్థిక అభివృద్ధికోసం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ఈ క్రమంలో అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటుంది. అయితే, తాజాగా.. ఏపీలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటి సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని ప్రతి ఇంటి వివరాలను ప్రభుత్వ రికార్డులలో ఖచ్చితంగా నమోదు చేసేందుకు ఈ సర్వే నిర్వహించనున్నారు. ఏకీకృత కుటుంబ సర్వే –జఈూ ప్రారంభిస్తున్నట్లు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ నెల చివరి వారం నుంచి ఏకీకృత కుటుంబ సర్వే ప్రారంభమవుతుందని ప్రభుత్వం వెల్లడించిందిపట్టణాల్లో సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేయనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ప్రస్తుత పరిస్థితిని తెలుసుకుని రికార్డులను సిబ్బంది నవీకరించనున్నారు. అర్హత కలిగిన కుటుంబం, వ్యక్తి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడమే లక్ష్యంగా ఈ సర్వేను ప్రభుత్వం నిర్వహించనుంది. ఈ సర్వే ద్వారా వచ్చిన సమాచారం ఆధారంగా నిజమైన అర్హులను ప్రభుత్వం గుర్తించనుంది.ప్రభుత్వ సమాచారం కచ్చితత్వం, పరిపూర్ణతను మెరుగుపర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సర్వేను నిర్వహించనుంది. కుటుంబ వివరాలను నేరుగా ఇంటి వద్దకు వెళ్లి సిబ్బంది పొందుపర్చనున్నారు. ప్రభుత్వం ఖచ్చితంగా డేటా రూపొందించడం సహా పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అవకాశం ఉంటుంది.ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ద్వారా ప్రభుత్వ సిబ్బంది సర్వేను చేపట్టనున్నారు. తద్వారా సమాచారం ఖచ్చితంగా నమోదు అయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ప్రభుత్వ పాలన మరింత పారదర్శకంగా సాగేందుకు సర్వే ఉపయోగపడుతుందని ప్రభుత్వం తెలిపింది. అర్హులైన అన్ని కుటుంబాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు, సేవలను అందించేందుకు ఈ సర్వే చేస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

# భీమిలీలో వారుసుడికి లైన్ క్లియర్

విశాఖపట్టణం, డిసెంబర్ 26, గంటా శ్రీనివాసరావు. టీడీపీలోనూ, ప్రజారాజ్యంలోనూ, కాంగ్రెస్‌లోనూ..ఎక్కడున్నా కీలక పదవుల్లో కొనసాగారు. రెండు దశాబ్ధాలకుపైగా రాజకీయాల్లో ఉన్న ఆయన ఓటమి ఎరుగని నేతగా పేరు సంపాదించారు. అయితే 2024 ఎన్నికల్లో భీమిలి నుంచి పోటీ చేసి గెలిచిన గంటా మళ్లీ మంత్రి కావాలనుకున్నారు. కానీ ఆ ఆశ నెరవేరడం లేదు. గంటాకు మంత్రి పదవి దక్కకపోవడానికి చాలా రీజన్స్ ఉన్నాయని చర్చ జరుగుతోంది.సామాజిక వర్గ సమీకరణాల్లో భాగంగా గంటాకు అమాత్య యోగం దక్కలేదని కొందరు చెబుతున్నా, అసలు అధిష్టానమే ఆయన్ను పక్కన పెట్టిందన్న టాక్ ఉంది. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి అంటీముట్టనట్లుగా వ్యవహరించారని ..చంద్రబాబు అరెస్ట్‌పై గంటా రియాక్ట్ కాలేదని ఆయనపై పార్టీ అధిష్టానం అసంతృప్తిగా ఉందట.టీడీపీని వీడి వైసీపీలో చేరేందుకు గంటా శ్రీనివాసరావు ప్రయత్నాలు చేశారని అప్పట్లో ప్రచారం బాగా జరిగింది. దీంతో అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ అధిష్టానం గంటాను పక్కన పెట్టేసిందన్న ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలకంగా ఉన్న మంత్రి లోకేశ్ కూడా గంటాను దగ్గరకు రానివ్వడం లేదట. 2014 హయాంలో చంద్రబాబు కాకుండా లోకేశ్ నాయకత్వాన్ని అప్పట్లో గంటా మనస్ఫూర్తిగా స్వాగతించలేకపోగా, ఎడమొహం పెడమొహంగా ఉండేవారట. ఈ పరిస్థితలన్నింటినీ గమనించిన లోకేశ్ ఇప్పుడు గంటాకు మంత్రి పదవి ఇవ్వలేదనే టాక్ నడుస్తోంది.గతంలో రెండుసార్లు మంత్రి, ఓ సారి ఎంపీగా..విశాఖలో బుగ్గకారులో రయ్ రయ్‌మంటూ తన హవాను నడిపించిన గంటా, ఇప్పుడు కేవలం ఎమ్మెల్యేగా పరిమితం కాలేకపోతున్నారట. పోనీ తర్వాత ఎప్పుడైనా మంత్రివర్గ విస్తరణ జరిగితే ఛాన్స్ వస్తుందా అంటే అదీ డౌటేనని తెలిసిపోయిందట.తన సహచరులైన అయ్యన పాత్రుడు స్పీకర్‌గా, ఒకప్పుడు తాను ఎమ్మెల్యే సీటు ఇప్పించిన ఎమ్మెల్యే వంగలపూడి అనిత హోంమంత్రిగా, గాజువాక ఎమ్మెల్యేగా ఉన్న పల్లా శ్రీనివాసరావు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా బుగ్గ కార్లలో తిరుగుతుంటే..తాను మాత్రం ఎమ్మెల్యేగా మిగిలిపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. దీంతో గంటా తన పొలిటికల్ బ్రెయిన్‌కు మళ్లీ ఇప్పుడు పని చెప్పారట. అందుకే ఇక రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టి, తన కుమారుడు రవితేజను పొలిటికల్ స్క్రీన్ మీదకు తీసుకురావాలని తహతహలాడుతున్నారని గంటా క్లోజ్ సర్కిల్స్ టాక్.నిజానికి తన కుమారుడు రవి తేజను సిల్వర్ స్క్రీన్‌పై చూడాలని గంటా కోరిక. హీరోగా సినీ రంగంలో నిలబెట్టాలని గంటా ప్రయత్నాలు చేశారు. జయదేవ్ పేరిట గతంలో రవితేజ హీరోగా సినిమా తీశారు. మెగాస్టార్ చిరంజీవితో పాటు పలువురు సినీ ప్రముఖులతో తనకున్న సన్నిహిత సంబంధాలు కలిసి వస్తాయని భావించారట. అయితే ఆ జయదేవ్ మూవీ మొదటి షోతోనే ముగిసిపోవడంతో, ఇక పొలిటికల్ ఫీల్డే బెటర్ అనే నిర్ణయానికి వచ్చారట. అప్పటి నుంచి గంటాకు తోడుగా అడపాదడపా మాత్రమే రాజకీయాల్లో రవితేజ కనిపించేవారు.ఇప్పుడు సీన్ మారింది. గంటా కంటే ఎక్కువగా ఆయన కుమారుడు రవితేజనే భీమిలిలో ఎక్కువగా కనిపిస్తున్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంచినా, తల్లికి వందనం నిధులు మంజూరు చేసినా, అన్నదాత సుఖీభవ, ఫ్రీ గ్యాస్, ఉచిత బస్ వంటి పథకాల్ని ప్రారంభించినా సరే రవితేజ యాక్టీవ్‌గా భీమిలి నియోజకవర్గంలో తిరుగుతున్నారు. అలాగే నియోజకవర్గానికి సంబంధించిన కీలక అంశాలపై రవితేజనే అధికారులతో మాట్లాడుతున్నారు. ఇటీవల ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రవితేజ దగ్గరుండి ప్రచారం చేశారు.అలాగే భీమిలి టీడీపీ, జనసేన క్యాడర్‌లో తన పట్టు పెంచుకునేందుకు, అందరికీ అందుబాటులో ఉండే ప్రయత్నం చేస్తున్నారు రవితేజ. ఇదంతా చూస్తున్నవారికి గంటా స్కెచ్ ఏంటో అర్థమైపోయిందట. వచ్చే ఎన్నికల నాటికి తాను ఎంపీగానో మరో పదవికి వెళ్లిపోయి, తన కుమారుడుని లోకేశ్ టీమ్‌లో చేర్పించి మంత్రిని చేయాలనే ఎత్తుగడలో భాగంగానే..భీమిలిలో రవితేజను యాక్టీవ్ చేశారని అంటున్నారు. ఇటు గంటా కుమారుడిగా, అటు మంత్రి నారాయణ అల్లుడిగా కూడా రవితేజకు రాజకీయ బలగం కలిసి రాబోతుందన్న టాక్ వినిపిస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి రవితేజను అసెంబ్లీకి పంపి తర్వాత మంత్రిని చేయడం పక్కా అని గంటా అనుచరులు కూడా లెక్కలు వేసుకుంటున్నారట. మరి గంటా శ్రీనివాసరావు స్కెచ్ వర్కౌట్ అవుతుందో లేదో చూడాలి మరి.

# తమ్మినేనికి చెక్...

శ్రీకాకుళం, డిసెంబర్ 26, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కట్టు దాటుతోంది. నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు విషయంలో నేతలు చేస్తున్న ప్రకటనలు ప్రకంపనలు రేపుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో తాజాగా సీనియర్ నేత ధర్మాన కృష్ణ దాస్ చేసిన ప్రకటన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇబ్బందుల్లో పెట్టినట్టు ఉంది. సీనియర్ నేతగా ఉన్న ధర్మాన కృష్ణ దాస్.. ఆ జిల్లా పార్టీ అధ్యక్షుడు కూడా. అయితే వచ్చే ఎన్నికల్లో తమ్మినేని పోటీ విషయంలో ఆయన చేసిన ప్రకటన మాత్రం పొలిటికల్ వర్గాల్లో హీట్ రేపుతోంది. వచ్చే ఎన్నికల్లో తమ్మినేని సీతారామును తప్పించి మరొకరిని పోటీ చేయిస్తామన్న ధర్మాన కృష్ణ దాస్ ప్రకటనపై దువ్వాడ శ్రీనివాస్ విభిన్న ప్రకటనలు చేస్తున్నారు. కాళింగ సామాజిక వర్గాన్ని తెరపైకి తెస్తున్నారు.కొద్దిరోజుల కిందట దువ్వాడ శ్రీనివాస్ పై సస్పెన్షన్ వేటు వేసింది హై కమాండ్. వ్యక్తిగత కుటుంబ వివాదాలతో ఆయనపై వేటు వేయాల్సి వచ్చింది. అయితే దీని వెనుక ధర్మాన బ్రదర్స్ కుట్ర ఉంది అన్నది దువ్వాడ చేస్తున్న ఆరోపణ. కింజరాపు కుటుంబంతో కలిపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని సర్వనాశనం చేస్తున్నారని ఆరోపణ చేస్తున్నారు. తన ఓటమి వెనుక ధర్మాన కుటుంబ హస్తం ఉందని కూడా సంచలన ఆరోపణలు చేశారు. ఈ పరిస్థితుల్లో ధర్మాన బ్రదర్స్ పై పెద్ద యుద్ధమే ప్రకటించారు దువ్వాడ. దానికి కాళింగ సామాజిక వర్గం ను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం మొదలుపెట్టారు. ఆ సామాజిక వర్గం ద్వారానే తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి రీఎంట్రీ ఇవ్వడానికి ఆయన చేయని ప్రయత్నం అంటూ లేదు.అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆమదాలవలస నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా ఉండేవారు. ఆయనను తప్పించి యువకుడైన చింతాడ రవికుమార్ కు ఆ బాధ్యతలు అప్పగించారు జగన్మోహన్ రెడ్డి. అప్పటినుంచి తమ్మినేని సీతారాం కూడా మనస్థాపంతో ఉంటూ వస్తున్నారు.

# హత్య ముందు నన్ను కలిశాడు

న్యూఢిల్లీ, డిసెంబర్ 26, (న్యూస్ పల్స్): కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ.. తరచూ సంచలన వ్యాఖ్యలతో అందరినీ ఆశ్చర్యపరుస్తుంటారు. ఇటీవలే టోల్‌గేట్స్ విషయంలో 2026 నుంచి కొత్త విధానం అందుబాటులోకి రాబోతోందని వెల్లడించారు. తాజాగా హమాస్ చీఫ్‌కు సంబంధించి బాంబు పేల్చారు. ఏడాదిన్నర క్రితం తాను హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియాను కలిశానని ప్రకటించారు. హనియా హత్యకు కొన్ని గంటల ముందే ఇద్దరం భేటీ అయినట్లు వెల్లడించాడు. ఇరాన్ నూతన అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రమాణస్వీకారానికి భారత ప్రతినిధిగా వెళ్లానని, ప్రధాని మోదీ సూచనల మేరకు 2024లో జరిగిన ఈ కార్యక్రమంలో పలు దేశాల నాయకులతో అనధికారిక చర్చలు జరిగాయి. ఈ సమావేశాల్లో హమాస్ నాయకుడు ఇస్మాయిల్ హనియా కూడా పాల్గొన్నట్లు వెల్లడించారు. ప్రమాణస్వీకారం తర్వాత అధ్యక్షుడు, చీఫ్ జస్టిస్‌తో కలిసి హనియాను చూశారని తెలిపారు.కార్యక్రమం ముగిసిన తర్వాత గడ్కరీ ఓహోటల్‌లో విశ్రాంతి తీసుకున్నారు. తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఇరాన్ రాయబారి త్వరగా వెళ్లాలని సూచించారు. హమాస్ చీఫ్ హత్యకు గురయ్యారని తెలిపినప్పుడు ఆశ్చర్యపోయినట్లు వెల్లడించారు. ఈ సంఘటన కొన్ని గంటల ముందే జరిగిన కలయికను గుర్తుచేస్తూ, ప్రపంచ రాజకీయాల్లో భారత్ పాత్రను ప్రస్తావించారు.2024 జూలై 31న టెహ్రాన్‌లోని గెస్ట్ హౌస్‌పై ఇజ్రాయెల్ క్షిపణి దాడి జరిగింది. ఈ దాడిలో హనియా, ఆయన రక్షణాధికారి మరణించారు. ఇజ్రాయెల్?హమాస్ సంఘర్షణ సమయంలో ఈ ఘటన జరగడం ప్రాంతీయ ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేసింది. ఇరాన్ భూభాగంలో జరిగిన ఈ ఆపరేషన్ అంతర్జాతీయ చట్టాలను సవాలు చేసినట్టు విమర్శలు వచ్చాయి. అయితే గడ్కరీ అనుభవం భారత్ మధ్యప్రాంతీయ దేశాల మధ్య సమతుల్య సంబంధాలను సూచిస్తుంది. ఇరాన్‌తో దౌత్య సంబంధాలు, ఇజ్రాయెల్‌తో రక్షణ సహకారం ఉన్న భారత్‌కు ఇలాంటి సందర్భాల్లో కీలక పాత్ర ఇది. ఈ ఘటన ప్రపంచవ్యాప్త ఉద్రిక్తతలను పెంచినప్పటికీ, భారత్ శాంతి చర్చలకు మద్దతు ఇచ్చే స్థానంలో ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.హత్య హమాస్?ఇజ్రాయెల్ ఘర్షణకు కొత్త దశను తీసుకొచ్చింది. ఇరాన్ ప్రతీకార చర్యలు, ప్రాంతీయ మిత్రదేశాల స్పందనలు భవిష్యత్ ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉంది. గడ్కరీ వెల్లడి దౌత్య వ్యూహాల గురించి కొత్త చర్చలకు దారితీసింది.

# ఇండియాలో కొత్తగా 3 విమానయాన సంస్థలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 26, ఇండిగో సంస్థ చేసిన నిర్వాకం వల్ల దేశంలో ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడింది. దేశంలోని అన్ని విమానాశ్రయాలలో ప్రయాణికులు గంటల తరబడి పడికాపులు కాయాల్సి వచ్చింది. దీంతో భారత్ పరువు పోయింది. ఫలితంగా భారత ప్రభుత్వం తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంది. ప్రతిపక్షాల అయితే కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టాయి.

ఒకానొక దశలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆరోపణలు ఎదుర్కోవాల్సి వచ్చిందిఇండిగో సంస్థ ఇచ్చిన షాక్ నుంచి కేంద్ర ప్రభుత్వం త్వరగానే మేల్కొంది. నేపథ్యంలో దేశంలో మరో రెండు విమాన సంస్థలకు పౌర విమానయాన శాఖ అనుమతులు ఇచ్చింది. ఆల్ హింద్ ఎయిర్, ఫ్లై ఎక్స్ ప్రెస్ సంస్థలకు కేంద్రం అనుమతి ఇచ్చింది. పౌర విమానయాన శాఖ నుంచి ఈ సంస్థలకు నిరభ్యంతర పత్రాలు కూడా మంజూరయ్యాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మరో సంస్థ శంక్ ఎయిర్ అనే సంస్థకు కూడా ఇప్పటికే కేంద్రం నిరంతర పత్రం ఇచ్చింది. వచ్చేయడాల నుంచి ఆ సంస్థ కార్యకలాపాలు మొదలు పెట్టనుంది.ఇటీవల దేశీయ ఇండిగో సంస్థలో సంక్షోభం ఏర్పడింది. దీంతో దేశవ్యాప్తంగా కొద్ది రోజులపాటు విమాన సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో అనేకమంది ప్రయాణికులు విమానాశ్రయాలలో చిక్కుకుపోయారు. ఈ వ్యవహారంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పార్లమెంట్లో సుదీర్ఘంగా ప్రసంగించారు. విమానయాన రంగంలో ఏ సంస్థ పూర్తి స్థాయిలో ఆధిపత్యం కొనసాగించడానికి తాను ఆస్కారం ఇవ్వడం లేదని.. ఇంకా చాలా సంస్థలను ఈ రంగంలోకి ఆహ్వానిస్తున్నట్టు ప్రకటించారు. అంతేకాదు కొత్త సంస్థలు కార్యకలాపాలు సాగించడానికి ఇదే అనుకూలమైన సందర్భం అని ఆయన పేర్కొన్నారు. ఇక మన దేశంలోని విమానయాన రంగంలో ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు 90% వాటా కలిగి ఉన్నాయి. ఇందులో ఇండిగో కే 65% వాటా ఉండడం విశేషం.కేంద్రం తీసుకొచ్చిన నిబంధనల నేపథ్యంలో ఇండిగో సంస్థ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సర్వీసులను అప్పటికప్పుడు రద్దు చేసింది. కొన్ని సర్వీస్లను దారి మళ్ళించింది. దీంతో దేశవ్యాప్తంగా అనేక విమానాశ్రయాలలో ప్రయాణికులు నరకం చూశారు. సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికులు విమానాశ్రయాలకే పరిమితం కావలసి వచ్చింది. ఈ పరిణామం నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్ర నిర్ణయం పట్ల ప్రయాణికులనుంచి సానుకూల స్పందన వ్యక్తం అవుతుంది. ఈ నిర్ణయం ఎప్పుడో తీసుకొని ఉంటే బాగుండేదని ప్రయాణికులు పేర్కొంటున్నారు.

# ఆరావళి కథ..ఇంకా ఉంది

న్యూఢిల్లీ, డిసెంబర్ 26, (న్యూస్ పల్స్) ఢిల్లీ ప్రాంతం కాలుష్యంతో అతలాకుతలం అవుతోంది. ఆ ప్రాంతం కాస్తలో కాస్త ఊపిరి పీల్చుకుంటుంది అంటే దానికి ప్రధాన కారణం ఆరావళి పర్వతాలే. అటువంటి విశిష్టత ఉన్న పర్వతాలలో మైనింగ్ కు అనుమతులు మంజూరు చేయడం పట్ల తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం అయ్యాయి.ఈ క్రమంలో కేంద్ర పర్యావరణ శాఖ బుధవారం స్పందించింది. ఈ పర్వత శ్రేణిలో కొత్త మైనింగ్ లీజు లను మంజూరు చేయడం పట్ల నిషేధం విధించింది. ఇకపై ఈ ప్రాంతంలో ఎటువంటి మైనింగ్ జరగదని కేంద్ర పర్యావరణ శాఖ ప్రకటించింది. బయోడైవర్సిటీని పరిరక్షించడంలో ఈ పర్వత ప్రాంతాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని.. వాటి సంరక్షణకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని వెల్లడించింది.పురాతన ప్రాంతాలుగా పేరుపొందిన ఆరావళి పర్వతశ్రేణిలో మైనింగ్ కు సంబంధించి ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొత్త నిర్వచనాన్ని ప్రతిపాదించింది. దీనిని వ్యతిరేకిస్తూ చాలామంది పర్యావరణ ప్రేమికులు సుప్రీంకోర్టు దాకా వెళ్లారు. ఈ కేసును విచారించిన సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించింది. దీనికి సంబంధించి గత నెల 20న కీలకమైన తీర్పును వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం నిర్వచించిన విధానం ప్రకారం ఈ పర్వత శ్రేణులు విస్తరించి ఉన్న ప్రాంతాలలో స్థానికంగా ఉన్న భూమట్టం నుంచి 100 మీటర్లు (328 అడుగులు) లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న ప్రాంతాలను మాత్రమే ఆరావళి పర్వతాలుగా పేర్కొంటారు. ఇక్కడ మైనింగ్ చేయడం దాదాపుగా నిషేధం.100 మీటర్ల కంటే తక్కువ ఎత్తున ప్రాంతాన్ని ఆరావళి పర్వతశ్రేణిగా గుర్తించరు. ఈ ప్రాంతాలలో మైనింగ్ చేయడానికి అవకాశం ఉంటుంది. అయితే ఈ నిబంధన పై దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం అయింది.. చివరికి ప్రధానమంత్రి సొంత రాష్ట్రమైన గుజరాత్ లో కూడా ఆందోళనలు వ్యక్తమయ్యాయి.ఈ పర్వత శ్రేణిలలో దాదాపు 91 శాతం పర్వతాలు 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులోనే ఉన్నాయి. అందువల్లే పర్యావరణవేత్తలు ఆందోళనకు దిగారు. ఇక్కడ తవ్వకాలు గనక జరిగితే ఆ పర్వతాలు మొత్తం నామరూపాలు లేకుండా పోతాయని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యమం అంతకంతకూ విస్తరిస్తున్న నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. వెంటనే ఆ నిబంధనను వెనక్కి తీసుకుంది. అంతేకాదు, మైనింగ్ పై పూర్తిస్థాయిలో నిషేధం విధిస్తున్నట్టు ప్రకటించింది.

# అవినీతిలో అగ్రస్థానం రెవెన్యూ, ఇరిగేషన్ లదే

హైదరాబాద్, డిసెంబర్ 26, తెలంగాణలో అవినీతి తిమింగలాల వేటలో ఏసీబీ అధికారులు ఈ ఏడాది దూకుడు పెంచారు. 2025లో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 220 కంటే ఎక్కువ కేసులు నమోదు కాగా.. సుమారు 190 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులను అధికారులు అరెస్ట్ చేశారు. ముఖ్యంగా ఇరిగేషన్, రెవెన్యూ శాఖల్లోనే లంచం కేసులు ఎక్కువగా వెలుగుచూశాయి. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో దాదాపు రూ. 58 కోట్ల విలువైన డాక్యుమెంట్లను సీజ్ చేయగా.. వీటి బహిరంగ మార్కెట్ విలువ రూ. 500 కోట్లకు పైనే ఉంటుందని అంచనా. లంచం అడిగే అధికారుల సమాచారాన్ని 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.తెలంగాణలో అవినీతికి వ్యతిరేకంగా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) తన పోరాటాన్ని ఉధృతం చేసింది. ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్యులను ఇబ్బంది పెడుతూ లంచాలకు అలవాటు పడిన అధికారుల భరతం పట్టడంలో అధికారులు ఈ ఏడాది సరికొత్త రికార్డులను సృష్టించారు. 2025 సంవత్సరం ప్రారంభం నుండి ఇప్పటివరకు తెలంగాణ వ్యాప్తంగా ఏసీబీ అధికారులు 220 కంటే ఎక్కువ కేసులు నమోదు చేశారు. ఇది గత ఏడాదితో పోలిస్తే భారీ పెరుగుదల.ఈ కేసులలో భాగంగా దాదాపు 150 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులను అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. పట్టుబడిన కేసులలో అధిక శాతం లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయినవే. 2024లో మొత్తం 152 కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది ఆ సంఖ్య ఇప్పటికే 220 దాటిపోయింది. అంటే దాదాపు 100 కేసులు అదనంగా నమోదయ్యాయి.ఈ ఏడాది దాడులలో కొన్ని శాఖలకు చెందిన అధికారులు అక్రమ సంపాదనలో రికార్డులు సృష్టించారు. నీటి పారుదల శాఖ, రెవెన్యూ విభాగాల్లో అత్యధికంగా లంచం కేసులు వెలుగుచూశాయి. భూముల వ్యవహారాలు, ప్రాజెక్టుల బిల్లుల క్లియరెన్స్ కోసం సామాన్యులను వేధించిన అధికారులు ఏసీబీ వలలో చిక్కారు. ఇటీవల రవాణా శాఖలో జరిగిన సోదాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఒకే అధికారి వద్ద వందల కోట్ల అక్రమాస్తులు బయటపడటం అధికారులనే విస్మయానికి గురిచేసింది. కేవలం లంచం మాత్రమే కాకుండా.. అక్రమంగా కోట్లు కూడబెట్టిన 17 మంది పైగా ఉన్నతాధికారులపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు నమోదయ్యాయి. వీరి నుండి కేజీల కొద్దీ బంగారం, భారీగా నగదు, స్థిర ఆస్తులను ఏసీబీ సీజ్ చేసింది.అవినీతి రహిత తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ఏసీబీకి పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. ఫిర్యాదులను స్వీకరించడానికి వాట్సాప్,టోల్ ఫ్రీ నంబర్లను అధికారులు అందుబాటులోకి తెచ్చారు. దీనివల్ల బాధితులు భయం లేకుండా ముందుకు వస్తున్నారు. లంచగొండి అధికారులను అరెస్ట్ చేయడమే కాకుండా.. వారిని సర్వీసు నుండి తొలగించేలా.. వారి ఆస్తులను జప్తు చేసేలా చట్టపరమైన చర్యలను వేగవంతం చేశారు.ఏదైనా ప్రభుత్వ పని కోసం అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీని సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు. లంచం ఇవ్వడం కూడా నేరమేనని.. అందుకే వ్యవస్థను ప్రక్షాళన చేయడంలో ప్రజలు సహకరించాలని కోరుతున్నారు. ఏసీబీ చేపట్టిన ఈ మెరుపు దాడులతో ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాల్లోని అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

# ప్రభుత్వ ఉద్యోగులకు.. సంక్షేమ పథకాలు

## 37 వేల మందికి కట్..

హైదరాబాద్, డిసెంబర్ 26, తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసేందుకు సిద్ధమైంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అనర్హులను గుర్తించి తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించింది.ముఖ్యంగా పేదలకు ఉద్దేశించిన పథకాల్లో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కూడా లబ్ధిదారులుగా మారిన విషయం ఉన్నతాధికారుల పరిశీలనలో బయటపడింది. అర్హత లేని వారిని గుర్తించి లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది.ఇదే క్రమంలో మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముందని రేవంత్ సర్కార్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పేదలకు అందించే పథకాల్లో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కూడా లబ్ధిదారులుగా ఉన్నట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. దీంతో వారిని గుర్తించి లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది..ప్రభుత్వ ఖజానా నుంచి ప్రతి నెలా జీతాలు తీసుకుంటున్న కొంతమంది ఉద్యోగులు నిరుపే దలకు అందాల్సిన పింఛన్లు, ఇండ్లు, చివరకు ఉపాధి హామీ కూలీ డబ్బులను కూడా పొందుతున్నట్టు అధికారిక లెక్కల్లో తేలింది. దీనికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన నివేదిక ప్రకారం.. దాదాపు 37 వేల మందికి పైగా ఉద్యోగులు వివిధ పథకాల్లో లబ్ధి పొందుతున్నట్టు బయటపడింది. వీరిలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందితో పాటు రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారు. ఈ జాబితాలో చిరుద్యోగులే కాదు.. ఉన్నత స్థాయి ఉద్యోగులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, వీరి పేర్లు లబ్ధిదారుల జాబితాలోకి ఎలా వచ్చాయనేది ఇప్పుడు చర్చనీయాం శంగా మారింది.ప్రభుత్వం పేదలకోసం అందిస్తున్న పథకాల్లో ఏఏ పథకంలో ఎంతమంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు.. వారిలో ఎంతమంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, ఎంత మంది రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారనే వివరాలను ఉన్నతాధికారులు ఇప్పటికే సేకరించారు. ఆ డేటా ఆధారంగా ఉన్నతాధికారులు ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సులు చేశారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్, మినిమమ్ టైమ్ స్కేల్, స్టేట్ స్కల్ కింద జీతాలు తీసుకుంటున్న రెగ్యులర్ ఉద్యోగులకు, టైమ్ స్కేల్ ఉద్యోగులకు.. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను తక్షణమే నిలిపివేయాలని నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. వీరు నిబంధనల ప్రకారం అనర్హులని తేల్చిచెప్పారు.పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ల(47), ఎస్‌జీటీ అండ్ టీజీటీలు (71), పబ్లిక్ హెల్త్ మేనేజర్లు, లెక్చరర్లు, చివరకు సివిల్ అసిస్టెంట్ సర్జన్లు(5), జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లు కూడా జాబితాలో ఉండడం గమనార్హం. వీరి పేర్లు లబ్ధిదారుల జాబితాలోకి ఎలా వచ్చాయనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఉద్యోగులందరి ఆధార్ డేటా తీసుకున్న ప్రభుత్వం.. వాటిని ప్రభుత్వ పథకాలతో సరిపోల్చింది.

దీంతో ఈ లెక్కలు బయటపడ్డాయి. ఇంకొన్ని స్కీములలో కూడా ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని సెక్రటేరియెట్? వర్గాలు చెప్తున్నాయి. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'చేయూత' పథకంలోనే అత్యధికంగా ఉద్యోగులు లబ్ధి పొందుతున్నారు. అధికారుల నివేదిక ప్రకారం.. ఈ ఒక్క పథకంలోనే ఏకంగా 15,704 మంది ఉద్యోగుల వివరాలు లబ్ధిదారుల జాబితాతో సరిపోలాయి. వీరిలో అత్యధికంగా 8,273 మంది గౌరవ వేతనం తీసుకుంటున్న చిరుద్యోగులు ఉండగా, 3,202 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది, 2,939 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నారు. విచిత్రమేమిటంటే.. ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయి జీతాలు తీసుకునే స్టేట్ స్కేల్ రెగ్యులర్ ఉద్యోగులు 478 మంది, గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉద్యోగులు 338 మంది కూడా ఈ పథకం కింద డబ్బులు తీసుకుంటున్నట్టు తేలింది. ఇందులో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, జూనియర్ లెక్చరర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల వంటి అనేక రకాల ఉద్యోగులు ఉన్నారు. గ్రామాల్లో పనులు దొరక్క ఇబ్బంది పడే కూలీల కోసం ఉద్దేశించిన ఉపాధి హామీ పథకంలోనూ11,210 మంది ప్రభుత్వ ఉద్యోగులు లబ్ధి పొందుతున్నట్టు గుర్తించారు. ఇందులో సింహభాగం 7,077 మంది గౌరవ వేతనం తీసుకునే సిబ్బంది ఉన్నారు. అలాగే 2,214 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, 1,124 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఉపాధి హామీ డబ్బులు పొందుతున్నారు. ఆశ్చర్యకరంగా.. 351 మంది రెగ్యులర్ ఉద్యోగులు కూడా ఉపాధి హామీ కూలీ డబ్బులు తీసుకున్నవారి జాబితాలో ఉండటం విస్మయానికి గురిచేస్తోంది. ఇందిరమ్మ ఇండ్ల పథకంలోనూ ఉద్యోగులు భారీగానే లబ్ధి పొందారు. మొత్తం 9,135 మంది ఉద్యోగులు ఇండ్లు పొందినట్టు లేదా మంజూరు చేయించుకున్నట్టు డేటాలో తేలింది. వీరిలో 5,177 మంది హానరోరియం సిబ్బంది కాగా, 2,256 మంది కాంట్రాక్ట్, 1,371 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు. ఇక 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకం కింద 1,444 మంది ఉద్యోగులు లబ్ధి పొందుతుండగా, వారిలోనూ హానరోరియం (954), కాంట్రాక్ట్(328) సిబ్బందే అధికంగా ఉన్నారు. డేటా ఆధారంగా ఉన్నతాధికారులు ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సులు చేశారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్, మినిమమ్ టైమ్ స్కేల్, స్టేట్ స్కేల్ కింద జీతాలు తీసుకుంటున్న రెగ్యులర్ ఉద్యోగులకు, టైమ్ స్కేల్ ఉద్యోగులకు.. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను "తక్షణమే నిలిపివేయాలి" అని నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. వీరు నిబంధనల ప్రకారం అనర్హులని తేల్చిచెప్పారు. అయితే కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సర్వీసులు, డైలీ వేజ్, హానరోరియం (గౌరవ వేతనం) తీసుకునే సిబ్బంది విషయంలో ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అధికారులు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ ఆదాయ పరిమితి ఆధారంగా ఇస్తున్నందున.. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను కూడా అనర్హులుగా పరిగణించాలా? లేదా? అనే అంశంపై ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకోనుంది. ఒకవేళ సర్కారు కఠిన నిర్ణయం తీసుకుంటే మాత్రం.. దాదాపు 37 వేల మంది ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలన్నీ నిలిచిపోనున్నాయి

# వరుస కష్టాలతో గులాబీలు

హైదరాబాద్, డిసెంబర్ 26, అధికారం కోల్పోయినప్పటి నుంచి వరుసపెట్టి ట్రబుల్స్ ఫేస్ చేస్తోంది బీఆర్ఎస్. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలు, చేసిన పనులపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణల జరుపుతుండటం గులాబీ పార్టీని ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించిన రేవంత్ సర్కార్.. ఆ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు ఆదేశించింది. దీంతో సీబీఐ దర్యాప్తు ఎలాంటి టర్న్ తీసుకుంటుందోనన్న సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది.ఇక గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ ఒప్పందాలు, గొర్రెల పంపిణీ స్కీమ్, ఫార్ములా ఈ కార్ రేసింగ్ అంశాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ సర్కార్.. వీటన్నింటిపైనా విచారణ జరిపిస్తోంది. ఇందులో భాగంగా ఈ కార్ రేస్ వ్యవహారంపై కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతిచ్చింది. ఈ కార్ రేస్ కేసులో మరోసారి కేటీఆర్‌ను విచారణకు పిలిచి అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ కేసు ఎటువైపు దారితీస్తుందన్న ఆందోళన బీఆర్ఎస్ వర్గాల్లో నెలకొందిఇక బీఆర్ఎస్ పార్టీలో పలు అంశాలు వివాదాస్పదం అవుతున్నాయి. ముఖ్యంగా కవిత వ్యవహారం కారు పార్టీకి కంట్లో నలుసులా మారిందనే చెప్పొచ్చు. పార్టీ నుంచి సస్పెండ్ చేసినప్పటి నుంచి..వాయిస్ మరింత పెంచారు కవిత. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, నేతలపై అవినీతి ఆరోపణలు, విమర్శలు చేస్తూ..అధికార పార్టీకి అస్త్రాలను అందిస్తుంది. ఇలాంటి ఎన్నో తలనొప్పులు ఉన్న టైమ్‌లో మరోసారి ఫోన్ ట్యాపింగ్ కేసు తెరపైకి రావడం ఆసక్తిరేపుతోందిఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు విచారణను స్పీడప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కు అనుమతులిచ్చే రివ్యూ కమిటీలోని ఉన్నతాధికారులు, మాజీ ఇంటెలిజెన్స్ అధికారులను ఇప్పటికే ప్రశ్నించి వారి వాంగ్మూలాన్ని సిట్ అధికారులు నమోదు చేశారు. దీంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీశ్ రావుకు నోటీసులు ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీ సమావేశాల తర్వాత సిట్ నోటీసులు జారీ చేసి ఆ తర్వాత విచారణకు పిలిచే ఛాన్స్ ఉందని అంటున్నారు. దీంతో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీకి మరోసారి ఉలిక్కిపడేలా చేస్తోంది.

ఇప్పటికే పదుల సంఖ్యలో సమస్యలతో డైలమాలో ఉన్న గులాబీ పార్టీకి ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ కేసు, నోటీసులు అంటూ జరుగుతున్న ప్రచారంతో మరింత ఆందోళనకు గురవుతోందట. ఇలా వరుస కేసులు, విచారణలతో పాటు పార్టీలో అంతర్గతంగా నెలకొన్న పరిస్థితుల పట్ల బీఆర్ఎస్ లీడర్లు, క్యాడర్ నైరాశ్యంలో కూరుకుపోతున్నారన్న చర్చ జరుగుతోంది. పైకి ఇవన్నీ కామనే అని కీలక నేతలు చెబుతున్నా.. ఎప్పుడు ఏం జరుగుతుందోనని పార్టీ కార్యకర్తలు మాత్రం కంగారు పడుతున్నారన్న టాక్ వినిపిస్తోంది.

# ల్యాబ్ టెక్నీషియన్ల పోస్టులలో నకిలీలు

హైదరాబాద్, డిసెంబర్ 26, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు చేపట్టిన ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. ముఖ్యంగా ఫేక్ ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ల ద్వారా అనర్హులు వెయిటేజీ మార్కులు పొంది, అర్హులైన అభ్యర్థుల అవకాశాలను దెబ్బతీశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి.. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ప్రభుత్వ ఉద్యోగాలను కొల్లగొట్టే ప్రయత్నం జరుగుతోందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతేడాది సెప్టెంబర్ 11న 1,284 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. మొత్తం 100 మార్కులలో 80 మార్కులు రాత పరీక్షకు.. మిగిలిన 20 మార్కులు ప్రభుత్వ సర్వీసులో ఉన్న వారికి వెయిటేజీగా కేటాయించారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి ప్రతి ఆరు నెలలకు 2.5 పాయింట్లు, ఇతర ప్రాంతాల్లో పనిచేసే వారికి 2 పాయింట్ల చొప్పున గరిష్టంగా 20 పాయింట్లు ఇస్తారు. అభ్యర్థి గతంలో ఖచ్చితంగా 'ల్యాబ్ టెక్నీషియన్' హోదాలోనే ప్రభుత్వ ఆస్పత్రులు లేదా విభాగాల్లో పనిచేసి ఉండాలి. వేరే ఇతర హోదాల్లో పనిచేసిన వారికి ఈ వెయిటేజీ వర్తించదు.ఈ నెల 20 నుండి 22 వరకు జరిగిన కౌన్సెలింగ్ ప్రక్రియలో అసలు అక్రమాలు బయటపడ్డాయి. ఏడు జోన్ల పరిధిలో (చార్మినార్, జోగులాంబ, యాదాద్రి, రాజన్న, భద్రాద్రి, బాసర, కాళేశ్వరం) అభ్యర్థుల జాబితాను పరిశీలించిన బాధితులుగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలల్లో పనిచేసే కాంట్రాక్టు లెక్చరర్లు, ఆర్టీపీసీఆర్ సైంటిస్టులు, టీ-హబ్ మేనేజర్లు, ల్యాబ్ అటెండెంట్లు సైతం ల్యాబ్ టెక్నీషియన్లుగా తప్పుడు సర్వీస్ సర్టిఫికెట్లు సృష్టించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

నోటిఫికేషన్‌లో సూచించిన ఫార్మాట్‌లో ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాల్సిన బాధ్యత ఉన్నత అధికారులదే. అయితే.. క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించకుండానే కొందరు అధికారులు ఈ ఫేక్ సర్టిఫికెట్లను జారీ చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కోవిడ్ సమయంలో తాత్కాలికంగా పనిచేసిన వారు కూడా నిబంధనలకు విరుద్ధంగా సర్వీస్ మార్కులు పొందినట్లు అభ్యర్థులు ఆధారాలతో సహా నియామక బోర్డుకు ఫిర్యాదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వెంటనే జాబితాను ప్రక్షాళన చేసి అర్హులకు మాత్రమే నియామక పత్రాలు అందజేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

# 6.5 కోట్లతో అంతర్జాతీయ స్థాయి అథ్లెటిక్ ట్రాక్

కరీంనగర్, డిసెంబర్ 26, ఉత్తర తెలంగాణ క్రీడాకారుల చిరకాల స్వప్నం నెరవేరనుంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చొరవతో జమ్మికుంటలో రూ. 6.5 కోట్లతో అత్యాధునిక సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ఏర్పాటుకు కేంద్రం అనుమతులు మంజూరు చేసింది. 'ఖేలో ఇండియా' పథకం కింద నిర్మించనున్న ఈ ట్రాక్, గ్రామీణ క్రీడాకారులకు ప్రపంచ స్థాయి శిక్షణ అవకాశాలను అందించి, ఉత్తర తెలంగాణను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దనుందిఉత్తర తెలంగాణలోని క్రీడాకారుల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ, కేంద్ర ప్రభుత్వ సానుకూల నిర్ణయంతో కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో అత్యాధునిక సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్లుగా తీర్చిదిద్దాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పంలో భాగంగా.. 'ఖేలో ఇండియా' పథకం కింద ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు చేసింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు కోసం కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ రూ. 6.5 కోట్లు కేటాయిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ అధునాతన ట్రాక్‌ను నిర్మించనున్నారు.

వరల్డ్ అథ్లెటిక్స్ నిర్దేశించిన అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 400 మీటర్ల పొడవు, 4 లైన్లతో ఈ సింథటిక్ ట్రాక్ రూపుదిద్దుకోనుంది. సాధారణంగా మట్టి ట్రాక్‌లపై శిక్షణ పొందే గ్రామీణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు వెళ్లినప్పుడు అక్కడి సింథటిక్ ట్రాక్‌ల స్వభావాన్ని అర్థం చేసుకోలేక ఇబ్బంది పడుతుంటారు. ఇప్పుడు జమ్మికుంటలోనే ఇటువంటి సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల, క్రీడాకారులు తమ సొంత ప్రాంతంలోనే ప్రపంచ స్థాయి ప్రమాణాలతో శిక్షణ పొందే అవకాశం లభిస్తుంది.ఈ ప్రాజెక్టు కేవలం జమ్మికుంటకే పరిమితం కాకుండా కరీంనగర్, హన్మకొండ, జగిత్యాల మరియు పెద్దపల్లి జిల్లాల సరిహద్దుల్లోని వేలాది మంది క్రీడాకారులకు వరం కానుంది. సింథటిక్ ట్రాక్‌తో పాటు లాంగ్ జంప్, హై జంప్ వంటి ఇతర అథ్లెటిక్స్ క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కూడా ఇక్కడ అభివృద్ధి చేసే అవకాశం ఉంది.

ఈ ట్రాక్ నిర్మాణంపై బండి సంజయ్ హర్షం వ్యక్తం చేస్తూ, ఈ నిధులను సద్వినియోగం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ 'ఖేలో ఇండియా' పథకం ఉద్దేశ్యం క్రీడలను అట్టడుగు స్థాయికి తీసుకెళ్లడం. జమ్మికుంట వంటి ప్రాంతంలో ఇలాంటి ప్రాజెక్టు రావడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. త్వరలోనే ఈ ట్రాక్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి, ఏడాది లోపే క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

ఈ ఆధునిక ట్రాక్ అందుబాటులోకి వస్తే, ఉత్తర తెలంగాణ భవిష్యత్తులో దేశానికి మేటి అథ్లెట్లను అందించే క్రీడా కేంద్రంగా అవతరించడం ఖాయం.

# కొత్త సంవత్సరం... కొత్త కిక్కు...

## "ఖని" లో కల్తీ మద్యం కిక్కు. జోరుగా కల్తీ మద్యం అమ్మకానికి సర్వం సిద్ధం. కల్తీ మద్యం బెల్టు షాపులకు తరలింపు.



గోదావరిఖని : కొత్త సంవత్సరమునికి మద్యం ప్రియులకు కొత్త కిక్కు ఇచ్చే విధంగా మద్యం వ్యాపారస్తులు భారీగా కల్తీ మద్యం అమ్మకానికి సిద్ధమవుతున్నట్లు స్థానికులు అనుకుంటున్నారు. గోదావరిఖని ప్రాంతంలో మద్యం వ్యాపారస్తులు సిండికేట్ గా మారి న్యూ ఇయర్ వేడుకల్లో భారీగా కల్తీ మద్యం అమ్మడానికి సర్వం సిద్ధం. తెలంగాణలో పండుగలు, న్యూ ఇయర్ వేడుకలు వస్తే మద్యం వ్యాపారస్తులకు పండగే గోదావరిఖని ప్రాంతంలో మద్యం వ్యాపారస్తులు న్యూ ఇయర్ వేడుకల్లో కల్తీ మద్యం అమ్మడానికి మద్యం వ్యాపారస్తులు జోరుగా కల్తీ మద్యాన్ని నిలువ చేశారని స్థానికులు అనుకుంటున్నారు. బెల్ట్ షాపులకు మద్యం తరలింపు. న్యూ ఇయర్ వేడుకలకు చుట్టు పక్కన ఉన్న పల్లెలకు సుందిళ్ల, జనగామ, ఎలకలపల్లి గేటు, పెద్దంపేట్ గ్రామాలకు బెల్ట్ షాపులకు కల్తీ మద్యం భారీ మొత్తంలో ఇప్పటికే సరఫరా చేశారని స్థానికులు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా న్యూ ఇయర్ వేడుకల్లో బెల్ట్ షాపులో యజమానులు అధిక ధరలకు అమ్మడానికి సిద్ధంగా ఉన్నారని గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటి నుండే చుట్టుపక్క గ్రామాల్లో న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా గల్లీకో ఒక బెల్ట్ షాపులు ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. బ్రాండెడ్ మద్యం లో చీప్ లిక్కర్. బ్రాండెడ్ మద్యంలో చీప్ లిక్కర్ కలపడానికి పక్క రాష్ట్రాల నుండి నైపుణ్యం గల వ్యక్తులను తీసుకువచ్చారని స్థానికులు అనుకుంటున్నారు. అధిక ధరలు పలికే మద్యం బాటిలలో చీప్ లిక్కర్ కలిపి మద్యం వ్యాపారస్తులు విచ్చలవిడిగా వ్యాపారం కొనసాగించే అవకాశాలు ఉన్నాయని స్థానికులు అనుకుంటున్నారు. గోదావరిఖనిలోని మద్యం ప్రియుల ఆరోగ్యాలతో చెలగాటమాడమే కాకుండా మద్యం వ్యాపారస్తులకు ధనార్ధన ప్రధానమని స్థానికులు అనుకుంటున్నారు. మామూళ్ల మత్తులో ఎక్స్చేంజ్ అధికారులు. గోదావరిఖని ప్రాంతంలో కల్తీ మద్యం జోరుగా జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం ఏంటని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు. సంబంధిత అధికారులకు మద్యం వ్యాపారస్తుల నుండి భారీగా మామూలు ముడుతున్నాయని మద్యం ప్రియులు అనుకుంటున్నారు. ఏది ఏమైనా గోదావరిఖని ప్రాంతంలో మద్యం వ్యాపారస్తులు భారీగా కల్తీ మద్యం కొనసాగిస్తున్న వ్యాపారస్తులపై తగిన చర్యలు తీసుకొని మద్యం ప్రియుల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం సంబంధిత అధికారులకు ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. పోలీసులకు పట్టు పడితే జైలే! న్యూ ఇయర్ వేడుకల్లో మద్యం ప్రియులు అధికంగా మద్యం తాగి రోడ్లపైనా కనబడితే పోలీసులకు పట్టు పడితే జైలుకు వెళ్లడం తప్పదని పోలీస్ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇది ఇలా ఉంటే తెలంగాణ ప్రభుత్వం న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా మద్యం దుకాణాలు రాత్రి 12 గంటల వరకు అమ్మకాలు కొనసాగించవచ్చని అధికారులు చెబుతున్నారు. మద్యం ప్రియులకు మద్యం తా గుమనేది వారే మద్యం తాగితే జైలుకెళ్లేది వారే అనడం విడ్డూరంగా ఉందని స్థానికులు అనుకుంటున్నారు. ఏది ఏమైనా న్యూ ఇయర్ వేడుకలు సంతోషంగా జరగాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని స్థానికులు అంటున్నారు.

# సవాళ్లు, ప్రతి సవాళ్లు...

## ఇకపై ఫుల్ యాక్టీవ్‌గా పాలిటిక్స్

మెదక్, డిసెంబర్ 26, ఇప్పటిదాక ఒక లెక్క. ఇక నుంచి మరో లెక్క. అడ్డగోలుగా మాట్లాడుతామ్. నోటికొచ్చినట్లు వాగుతామ్ అంటే కుదరదు. ప్రజాక్షేత్రంలోకి లాగుతాం. మీ సంగతేంటో చూస్తామని..కాంగ్రెస్ సర్కార్‌కు వార్నింగ్ ఇచ్చారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. కాంగ్రెస్ సర్కార్‌కు కావాల్సిన టైమ్ ఇచ్చామని..ఇక పోరు బాటే అంటూ యుద్ధం ప్రకటించారు. దాదాపు రెండేళ్ల పాటు ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌కే పరిమితమైన గులాబీ బాస్ ఇకపై ఫుల్ యాక్టీవ్‌గా పాలిటిక్స్‌లో ఉంటానని చెప్పుకొచ్చారు.రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు సంసిద్ధం అవుతున్నారు. ఇందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్‌ను ఎంచుకున్నారు కేసీఆర్. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, కృష్ణా జలాలను ఏపీకి తరలించే కుట్ర జరుగుతోందని ఆరోపిస్తున్న కేసీఆర్..ఆందోళనలు, సభలు, సమావేశాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.కాంగ్రెస్ పాలన తెలంగాణకు శాపంగా మారిందని కేసీఆర్ శాపనార్థాలు పెట్టడం, హస్తం పార్టీ సర్కార్ అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించి ఇకపై ప్రజల్లోకి వెళ్తామని యుద్ధం ప్రకటించడంతో రాజకీయం వేడెక్కింది. రెండేళ్లుగా స్తబ్దుగా ఉన్న బీఆర్ఎస్ క్యాడర్‌లో కేసీఆర్ రాక ఉత్సాహాన్ని నింపింది. ఇక పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆశించిన దాని కంటే మెరుగైన ఫలితాలు రావడంతో..ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో ఇంకా సత్తా చాటొచ్చన్న నమ్మకం పెరిగింది.కేసీఆర్ చేసిన కామెంట్స్ అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం మధ్య డైలాగ్‌వార్‌కు దారితీశాయి. బీఆర్ఎస్, కేసీఆర్ చరిత్ర ఇక ముగిసిన కథే అంటున్నారు సీఎం రేవంత్. తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్ కుటుంబం అధికారంలోకి రాదని, రానివ్వబోనని కొడంగల్ సాక్షిగా శపథం చేశారు. 2029 ఎన్నికల్లో 119 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే 80 సీట్లు, 153 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే 100కుపైగా సీట్లు గెలుచుకుంటాం..ఇది తన సవాల్ రాసిపెట్టుకోండి అంటూ గర్జించారు రేవంత్.అందుకు అనుగుణంగానే కేసీఆర్‌తో పాటు గులాబీ పార్టీ నేతల దూకుడుకు బ్రేకులు వేసేలా పథకం రచిస్తున్నారన్న చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ పాలనలో స్కామ్‌లు జరిగాయంటూ కేసులు, విచారణలను స్పీడప్ చేస్తోంది కాంగ్రెస్ సర్కార్. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ ఆఫీసర్లు కేసీఆర్ సహా కేటీఆర్, హరీశ్‌రావులకు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. రెండేళ్ల తర్వాత జనంలోకి వచ్చేందుకు రెడీ అవుతున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఇది ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందన్న టాక్ వినిపిస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించిన కేసీఆర్‌కు.. సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ కేసుతో బ్రేకులు వేయబోతున్నారన్న చర్చ సాగుతోంది. అంతే కాకుండా ఈ నెల 29 నుంచి ప్రారంభవుతున్న అసెంబ్లీ సమావేశాల్లో నదీజలాలు, ప్రాజెక్టుల అంశం ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. కృష్ణా జలాలపై బీఆర్ఎస్ ప్రభుత్వం ఏపీతో కుదుర్చుకున్న ఒప్పందం తెలంగాణకు శాపంగా మారిందని చెప్పేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్, ఫార్ములా ఈ కారు రేస్ వంటి అంశాలను సభలో ప్రస్తావనకు తెచ్చేందుకు రేవంత్ సర్కార్ ప్లాన్ చేస్తోందట.కేసీఆర్‌కు నోటీసులు కొత్త కాదని, కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగిపోవడంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరై డీటేయిల్డ్‌గా సమాధానం ఇచ్చిన విషయాన్ని మర్చిపోవద్దంటున్నారు బీఆర్ఎస్ నేతలు. ఒకవేళ ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇస్తే ఆయన విచారణకు హాజరవుతారా లేదా అన్న అంశంపై ఇంకా స్పష్టత లేదంటున్నాయి పార్టీ వర్గాలు. ఫార్ములా ఈ కారు రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రెండుసార్లు ఏసీబీ విచారణకు హాజరయ్యారు.కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి ఇవ్వడంతో అరెస్ట్ తప్పదన్న ప్రచారం జరుగుతోంది. ఇదంతా రాజకీయ కక్ష సాధింపు చర్య అన్నది కారు పార్టీ నేతల వాదన. కేసులు విచారణలు తమను చికాకు పెడుతున్నాయన్న అసహనం బీఆర్ఎస్ వర్గాల్లో కనిపిస్తోంది. కొత్త సంవత్సరంలో ప్రజల్లోకి వెళ్లాలనుకున్న గులాబీ దళపతి కేసీఆర్ దూకుడుకు..బ్రేకులు వేసేందుకు రేవంత్ పక్కా స్కెచ్ రెడీ చేశారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. రేవంత్ గేమ్‌కు కేసీఆర్ దగ్గరున్న ప్లాన్ ఏంటో చూడాలి మరి.

# ఘోరప్రమాదం..ముగ్గురు దుర్మరణం



గుంటూరు నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని అంకిరెడ్డిపాలెం హైవేలో శుక్రవారం ఉదయం ఘోరప్రమాదం జరిగింది. తెలంగాణా రాష్ట్రం సూర్యాపేట వాసుల తిరుపతికి వెళ్ళొచ్చే క్రమంలో కారును టయోటా షోరూమ్ దగ్గర ఆపారు. ఈ క్రమంలో వారి కారును ట్రావెల్స్ ఢీకొట్టగా సుశీల(64), వెంకయ్య(70), మహేశ్(28) ఘటనా స్థలంలోనే మృతిచెందారు. మృతదేహాలను పోలీసులు బయటకు తీసి మార్చ్యురీకి తరలించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# సెలవుల్లో ఉద్యోగులు...

## ఆఫీసుల ముందు ప్రజలు

వరంగల్, డిసెంబర్ 26, పండుగొచ్చిందంటే చాలు.. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు ఖాళీగా కనిపిస్తున్నాయి. పండుగకు ముందు, తర్వాత రోజు అధికారులు, సిబ్బంది సెలవు పెట్టి వెళ్తున్నారు. పండుగ సెలవు ఒక్కరోజే ఉన్నప్పటికీ, ఆఫీసులు మాత్రం రెండు, మూడు రోజుల పాటు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సెక్రటేరియెట్ మొదలుకుని మండల ఆఫీసుల దాకా ఇదే పరిస్థితి నెలకొన్నది. పండుగ మూడ్‌లో ఉన్నతాధికారులు సైతం పట్టించుకోకపోవడంతో కిందిస్థాయి సిబ్బంది తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. దీంతో సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే ప్రజలు అధికారుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తున్నది. సెక్రటేరియెట్‌లో ఫ్లోర్‌కు ఒక సెక్రటరీ అన్నట్టుగా ఐదుగురు కంటే ఎక్కువ మంది కనిపించలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఐఏఎస్ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి.. విధుల్లో అలసత్వం వహించవద్దని, ప్రజలకు అందుబాటులో ఉండాలని హెచ్చరించారు. కానీ మరుసటి రోజే చాలామంది ఉన్నతాధికారులు విధులకు డుమ్మా కొట్టారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీలు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రటరీలు వంటి అధికారులే తమ చాంబర్లలో కనిపించలేదు. మధ్యాహ్నం 3 గంటలకు సెక్రటేరియెట్‌లో ఐదుగురు సెక్రటరీలు మాత్రమే అందుబాటులో ఉన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇక చీఫ్ మినిస్టర్ ఆఫీసు (సీఎంవో)లోనూ ఇదే తీరు కనిపిస్తున్నది. అక్కడ ఉండే కీలకమైన కార్యదర్శులు ఆఫీసుకు ఎప్పుడు వస్తారో? ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొంది. సీఎంతో బ్రీఫింగ్ ఉన్న సమయంలో వాళ్లు ఎలాగూ ప్రజలకు అందుబాటులో ఉండరు. కానీ మిగతా సమయాల్లో, సీఎం జిల్లాల పర్యటనకు వెళ్లిన టైమ్‌లోనూ వాళ్లు చాంబర్లలో ఉంటలేరు. ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఓఎస్డీ శ్రీనివాసులు మినహా మిగతా సెక్రటరీలు ఉన్నారా?లేరా? అన్నది తెలియడం లేదు. అసలు వీరు ఎవరిని కలుస్తున్నారు? ఎక్కడ ఉంటున్నారు? అన్నది అంతుచిక్కడం లేదు. ఐఏఎస్ అధికారులే ఉంటలేరని సాకుగా చూపిస్తూ అదనపు సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, అసిస్టెంట్ సెక్రటరీల నుంచి మొదలుకొని సెక్షన్ ఆఫీసర్లు, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల వరకు అందరూ ఇదే బాటలో పయనిస్తున్నారు. సెక్రటేరియెట్ లెక్కనే జిల్లా, మండల కార్యాలయాల్లోనూ పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వ్యవసాయం, రెవెన్యూ, పంచాయతీ రాజ్ వంటి కీలక శాఖల అధికారులు ఉదయం 11 గంటలు దాటినా కార్యాలయాలకు రావడం లేదు. వచ్చినా కాసేపటికే మీటింగ్ ఉందంటూ బయటకు వెళ్లిపోతున్నారు. సామాన్య ప్రజలు ఎక్కువగా వెళ్లేది మండల కార్యాలయాలకే. కానీ అక్కడ పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీసుల్లో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పండుగ వచ్చిందంటే చాలు.. ఈ కార్యాలయాల్లో సగం మంది సిబ్బంది సెలవు పెట్టకుండానే డుమ్మా కొడుతున్నారు. దీంతో కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం, భూసమస్యల పరిష్కారం, ఇతరత్రా పనుల మీద వచ్చే జిల్లా, మండల కేంద్రాలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సాధారణ పనిదినాల్లో సైతం అధికారులు, ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదు. ఉదయం 10:30 గంటలకు కార్యాలయాల్లో ఉండాల్సిన సిబ్బంది.. మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా రావడం లేదు. తీరా 12 గంటలకు ఆఫీసులకు చేరుకున్నా, గంటసేపు కూడా పని చేయకుండానే లంచ్ బ్రేక్ పేరుతో బయటకు వెళ్లిపోతున్నారు. తిరిగి సీట్లలోకి వచ్చేసరికి మధ్యాహ్నం 3 గంటలు దాటుతోంది. మళ్లీ సాయంత్రం 4 గంటలు అయిందంటే చాలు, బ్యాగులు సర్దుకుని ఇళ్లకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఇక ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండో శనివారం మాత్రమే సెలవు. కానీ వారాంతం వచ్చిందంటే చాలు యంత్రాంగం మొత్తం రిలాక్స్ మూడ్‌లోకి వెళ్లిపోతున్నారు. శుక్రవారం సాయంత్రం నుంచే సొంత పనుల మీద, ఊర్ల ప్రయాణాల మీద దృష్టి సారించే అధికారులు.. శనివారం కార్యాలయాల్లో సంతకం పెట్టి వెళ్లిపోతున్నారు. మధ్యాహ్నం తర్వాత ఏ ప్రభుత్వ ఆఫీసులో చూసినా పట్టుమని పదిమంది ఉద్యోగులు కూడా కనిపించని దుస్థితి నెలకొంది.

# సంక్రాంతి రద్దీకి ఊరట.. ఆరు ప్రత్యేక సర్వీసులు ప్రకటించిన రైల్వే

## కాకినాడ, నాందేడ్, మచిలీపట్నం నుంచి రైళ్లు

జనవరి 11వ తేదీ నుంచి అందుబాటులోకిసౌకర్యాన్ని వినియోగించుకోవాలన్న దక్షిణ మధ్య రైల్వేసంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కీలక ప్రకటన చేసింది. ప్రయాణికుల సౌకర్యార్థం కాకినాడ, సికింద్రాబాద్ మీదుగా వికారాబాద్, నాందేడ్ మార్గాలలో, అలాగే మచిలీపట్నం మార్గంలో మొత్తం ఆరు ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే నిర్ణయించింది. ఈ ప్రత్యేక సర్వీసులలో రెండు రైళ్లు కాకినాడ నుంచి సికింద్రాబాద్ మీదుగా వికారాబాద్ వరకు నడుస్తాయి. మరో రెండు రైళ్లు నాందేడ్ ? కాకినాడ మార్గంలో, మిగిలిన రెండు రైళ్లు మచిలీపట్నం ? వికారాబాద్ మధ్య సేవలు అందిస్తాయి.కాకినాడ ? వికారాబాద్ రైలు (07450): ఇది జనవరి 19న కాకినాడ నుంచి సాయంత్రం 4:45 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7 గంటలకు వికారాబాద్ చేరుకుంటుంది.వికారాబాద్ ? కాకినాడ రైలు (07451): ఈ రైలు జనవరి 20న వికారాబాద్ నుంచి ఉదయం 9 గంటలకు బయలుదేరి రాత్రి 9:15 గంటలకు కాకినాడకు చేరుకుంటుంది.నాందేడ్ ? కాకినాడ రైలు (07452): ఇది జనవరి 12న మధ్యాహ్నం 1:30 గంటలకు నాందేడ్ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9 గంటలకు కాకినాడ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో (07453) రైలు జనవరి 13న కాకినాడలో మధ్యాహ్నం ఒంటి గంటకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7 గంటలకు నాందేడ్‌కు చేరుకుంటుంది.

మచిలీపట్నం ? వికారాబాద్ రైలు (07454): ఈ రైలు జనవరి 11, 18 తేదీల్లో ఉదయం 10 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు రాత్రి ఎనిమిది గంటలకు వికారాబాద్ చేరుకుంటుంది.వికారాబాద్ ? మచిలీపట్నం రైలు (07455): జనవరి 11, 18 తేదీల్లో రాత్రి 10 గంటలకు వికారాబాద్ నుంచి బయలుదేరి.. మరుసటి రోజు ఉదయం 8:15 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. ఈ ప్రత్యేక రైళ్లలో టికెట్ బుకింగ్ చేసుకుని ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులకు సూచించింది.

# శ్రీధర్ బాబు కృషితో పెంచికలపేట రోడ్డుకు మహర్దశ

కమాన్ పూర్ శ్రీధర్ బాబు కృషితోనే పెంచికలపేట ఎఫ్సిఐ కమాన్ పూర్ రోడ్డుకు మహర్దశ వచ్చిందని పెంచికలపేట కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం శుక్రవారం నిర్వహించారు.కమాన్ పూర్ శ్రీపాద రావు విగ్రహం నుండి పెంచికల్ పేట్ ఎ ఎఫ్ సి ఐ గేట్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం గురించి నిధులు రూ.9.90 కోట్ల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులను మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి పెంచికల్ పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ తరుపున పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పెంచికల్ పేట్ గ్రామ ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్, అనవేన వేణు దత్త ముదిరాజ్, మాజీ ఎంపీటీసీలింగాల రాజయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ లింగాల కుమార్ యాదవ్,యూత్ కాంగ్రెస్ కమాన్ పూర్ మండల్ ప్రధాన కార్యదర్శి ఇరుగురాల రాజు, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రాజేందర్ యాదవ్,2వ వార్డు మెంబెర్ దొంతుల అఖిల్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ల కొమురయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనవేన భూమయ్య, ఐలవేణి మల్లేష్, పల్లె కనుకయ్య, కర్రీ నవీన్, ఇటవేన అన్వేష్,అనవేన స్వామి,పిడుగు మల్లయ్య, వంగళ సంతోష్,కుంభం రవి, డబ్బేట రాజు,కుమ్మరి సాయి, రామిళ్ల మొగిలి,అనవేన ఓదెలు, కలవేన ప్రశాంత్, గడ్డం ధనుంజయ్ లు పాల్గొన్నారు గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వంగవీటి మోహన్ రంగ వర్ధంతి

## నివాళులర్పించిన టిడిపి శ్రేణులు

మైలవరం ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం మైలవరం లోని మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ గారి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గారి కార్యాలయం నందు వంగవీటి మోహన్ రంగ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్థానిక వంగవీటి మోహన రంగ విగ్రహానికి పూలమాలలు వేశారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తులకు మాత్రం ఆన్‌లైన్ కష్టాలు తప్పవు!

## తూతూమంత్రంగా ప్రభుత్వ ఆదేశాల అమలు..

## తెర వెనుక మళ్లీ 'నగదు' దందాయేనా?



అన్నవరం ఆధునిక కాలంలో చిల్లర కొట్టు నుంచి కార్పొరేట్ సంస్థల వరకు డిజిటల్ చెల్లింపులు సాఫీగా సాగుతుంటే, ఏటా వందల కోట్ల ఆదాయం వచ్చే అన్నవరం దేవస్థానంలో మాత్రం 'ఆన్‌లైన్' అంటే భక్తులకు ఒక పీడకలగా మారింది. ప్రభుత్వం డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించమంటే, ఇక్కడి అధికారులు మాత్రం "సిగ్నల్ లేదు.. నెట్‌వర్క్ రావడం లేదు" అనే సాకులతో భక్తులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. అసలు ఇదంతా సాంకేతిక వైఫల్యమా? లేక కావాలనే భక్తులను ఇబ్బంది పెట్టి మళ్లీ నగదు లావాదేవీల వైపు మళ్లించే కుట్రనా? అనే అనుమానాలు భక్తుల్లో వ్యక్తమవుతున్నాయి. నిర్లక్ష్యానికి పరాకాష్ట.. యంత్ర సామగ్రి ఎక్కడ?ప్రభుత్వ పాలసీ ప్రకారం ఆన్‌లైన్ సేవలు ప్రవేశపెట్టే ముందు, దానికి కావాల్సిన సాంకేతిక సామగ్రిని సమకూర్చుకోవడం కనీస బాధ్యత. కానీ అన్నవరం కొండపై పరిస్థితి దారుణంగా ఉంది. అవగాహన లేని యంత్రాంగం గత ఈవో సుబ్బారావు వల్లేకొండపై ఏ ఏ ప్రాంతాల్లో సిగ్నల్ వీక్‌గా ఉందో కనీస అవగాహన కూడా గత ఈవో సుబ్బారావు కి లేకపోవడం శోచనీయంగా భక్తులు భావిస్తుంన్నారు.. × మౌలిక సదుపాయాల సున్నా: హై-స్పీడ్ వై-ఫై ఏర్పాటు చేయడం దేవస్థానానికి పెద్ద ఖర్చుతో కూడిన పని కాదు. కానీ, ప్రసాద కౌంటర్లు, టికెట్ కౌంటర్ల వద్ద వై-ఫై సదుపాయం లేకపోవడంతో భక్తులు తమ ఫోన్లలో సిగ్నల్ కోసం అటూ ఇటూ పరుగులు తీయాల్సి వస్తోంది.క్యాష్ ట్రాన్సాక్షన్ల కోసమే ఈ తిప్పలా?ఆన్‌లైన్ పేమెంట్స్ విఫలమవుతున్నాయని నెపంతో, భక్తుల నుంచి నగదు వసూలు చేసేందుకే అధికారులు మొగ్గు చూపుతున్నట్లు కనిపిస్తోంది. డిజిటల్ చెల్లింపులు జరిగితే ప్రతి రూపాయి లెక్క పక్కాగా ఉంటుంది. అదే నగదు రూపంలో అయితే అనేక లొసుగులకు అవకాశం ఉంటుందని, అందుకే కావాలనే నెట్‌వర్క్ సమస్యను పరిష్కరించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "నెట్‌వర్క్ లేదు.. నగదు ఇవ్వండి" అని చెప్పడం ద్వారా భక్తులను బలవంతంగా పాత పద్ధతిలోకి నెట్టేస్తున్నారని సర్వత్రా చర్చ జరుగుతోంది.ప్రభుత్వ విధానాలకు తూట్లు!ప్రభుత్వం ప్రతిచోటా పారదర్శకత ఉండాలని డిజిటల్ సేవలపై నొక్కి చెబుతుంటే, అన్నవరం అధికారులు మాత్రం తూతూమంత్రంగా బోర్డులు తగిలించి చేతులు దులుపుకుంటున్నారు. సాంకేతిక లోపాలను సరిదిద్దకుండా స్కీములను ఆన్‌లైన్ చేయడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతోంది. సర్వర్లు ఎందుకు మొరాయిస్తున్నాయి? మొబైల్ టవర్ల సామర్థ్యం పెంచడానికి టెలికాం కంపెనీలకు ఎందుకు లేఖలు రాయడం లేదు? వై-ఫై కవరేజీని ఎందుకు పెంచడం లేదు? ఈ ప్రశ్నలకు అధికారుల వద్ద సమాధానం లేదు.

## ఫలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కృషి..

## బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి.



జమ్మికుంట, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, 'ఖేలో ఇండియా' ద్వారా క్రీడలు గ్రామ స్థాయికి చేర్చాలనే మాటలకు, జమ్మికుంటే ప్రత్యక్ష ఉదాహరణ అని బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి, అన్నారు. మట్ట పవన్ రెడ్డి, ఇల్లందకుంట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 4 లైన్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం కోసం రూ. 6.50 కోట్ల నిధులను జమ్మికుంట పట్టణానికి ఖేలో ఇండియా పథకం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ద్వారా విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో కూడా అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు అందించాలన్న కేంద్ర ప్రభుత్వ దూరదృష్టి వల్ల ఈ ప్రాజెక్టు సాకారం అవుతోందనీ ఈ నిధుల మంజూరు ద్వారా జమ్మికుంట మరియు పరిసర ప్రాంతాల యువతకు ఉత్తమమైన శిక్షణా అవకాశాలు, అథ్లెటిక్ రంగంలో మెరుగైన భవిష్యత్తు కోసం గ్రామీణ ప్రతిభను గుర్తించి, ప్రపంచ స్థాయిలో నిలబెట్టాలన్న క్రీడా విజన్‌కి ఇది మరో ఉదాహరణ అని తెలిపారు. మోడీ ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాల్లో క్రీడలు కూడా ముఖ్యమైన భాగమని ఈ నిర్ణయం మరోసారి రుజువు చేసిందని. జమ్మికుంట పరిసర ప్రాంత యువ క్రీడాకారులు రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పతాకాలు ఎగరేవారనే సంపూర్ణ నమ్మకం మాకు ఉందనీ మట్ట పవన్ రెడ్డి, పేర్కొన్నారు. ఈ ట్రాక్ నిర్మాణం పూర్తయిన వెంటనే జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక ,కమలాపూర్ సహా పరిసర మండలాల యువ అథ్లెట్స్‌కు అంతర్జాతీయ స్థాయి శిక్షణా అవకాశాలు లభించనున్నాయనీ స్థానిక ప్రతిభను వెలికితీసి, జాతీయ ? అంతర్జాతీయ వేదికలపై పోటీ చేయగల సామర్థ్యాన్ని పెంపొందించే బలమైన వేదికగా ఈ ప్రాజెక్టు నిలవనుందనీ తెలిపారు.దీనికి కృషి చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ,కి మరియు కేంద్ర మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, కు యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మంత్రి మన్సుక్ మాండవియ, కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు..

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్.



జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగ శ్రీకాంత్, ఆధ్వర్యంలో మచ్చలేని మనిషి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, వర్ధంతి సందర్భంగా, శుక్రవారం యూత్ కాంగ్రెస్ నాయకులందరూ కలిసి వారి చిత్రపటానికి పూలమాల వేసి, మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుడిగె శ్రీకాంత్, మాట్లాడుతూ, దేశం ఒక గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందనీ, మాజీ ఆర్థిక శాఖ మంత్రిగా, మాజీ ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్, దేశానికి చేసిన సేవలు దేశం ఏ నాటికి మరిచిపోదనీ తెలిపారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా అనేక గొప్ప చట్టాలను తీసుకొచ్చి పెనుమార్పులు చేశారని, సమాచార హక్కు చట్టం. విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, లోక్ పాల్ బిల్లు, జాతీయ ఉపాధి హామీ పథకం వంటి అనేక చట్టాలను అమలు చేసిన ఘనత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కే దక్కుతుందని యువజన కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. క్రమశిక్షణకు మారు పేరు, నమ్మిన సిద్ధాంతాన్ని జీవితకాలం ఆచరించిన గొప్ప మనిషి మన్మోహన్ సింగ్ అని తెలిపారు.అనంతరం, యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ఇటీవల జరిగిన స్థానిక సంస్థల్లో సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా ప్రజా ఆశీర్వాదంతో ఎన్నికైన యువతకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా, పల్లెలు అభివృద్ధి చెందడం కోసం సరియైన ప్రణాళికను ఏర్పరిచే యువ నాయకత్వాన్ని, ప్రోత్సహించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు ఇదే పంథాలో యువతను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ప్రధాన కార్యదర్శులు పర్లపల్లి నాగరాజు, దొడ్డే సంధ్యా నవీన్, జిల్లా కార్యదర్శి సజ్జద్ మహమ్మద్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పంజాల అజయ్, రోమాల రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు దేవనూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, యువజన నాయకులు సూర్య, సాయి తేజ, శశి, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

## సంఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్




గుంటూరు శుక్రవారం తెల్లవారుజామున గుంటూరు జిల్లా నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొమ్మినేని కోల్డ్ స్టోరేజ్ సమీపంలో ఉన్న జాతీయ రహదారిపై తీవ్రమైన రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న ఒక కారును వెనుక వస్తున్న ఒక ట్రావెల్స్ బస్సు వెనుక నుండి బలంగా ఢీ కొట్టిన ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలయ్యారు.

హైవే పెట్రోలింగ్ సిబ్బంది తక్షణమే ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని అత్యవసర చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మృతదేహాలను కారులో నుంచి వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

తరువాత జిల్లా ఎస్పీ సంఘటనా స్థలాన్ని సందర్శించి, ప్రమాదం జరిగిన తీరును సమగ్రంగా పరిశీలించారు. మృతులు మరియు క్షతగాత్రుల వివరాలను తెలుసుకొని, గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిపై నల్లపాడు సీఐ ద్వారా సమాచారం సేకరించారు.

భవిష్యత్తులో ఇటువంటి రోడ్డు ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు, జాతీయ రహదారి అథారిటీ అధికారుల సహకారంతో ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు.

ఈ న కార్యక్రమంలో ఎస్బి డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస్, నల్లపాడు సీఐ శ్రీ వంశీధర్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవ జాతరపై సమీక్ష సమావేశం

## పాల్గోన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి






ఎమ్మిగనూరు డిసెంబర్ 26 జనవరి 5వ తేదీన నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవ జాతర సందర్భంగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ, మున్సిపల్, రెవెన్యూ (ఎంఆర్‌ఓ), పోలీస్, ఫైర్ ఔ సేఫ్టీ, విద్యుత్ శాఖ, ఆర్ ఔ బి, వైద్య శాఖ మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

×ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు జాతరకు హాజరవుతారని, అందువల్ల భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పూర్తి భద్రతా చర్యలతో, శాంతియుతంగా, సౌహార్ద వాతావరణంలో జాతరను నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ప్రత్యేకంగా మైక్ ఔ సౌండ్ సిస్టమ్, వీధి దీపాల ఏర్పాటు, సీసీటీవీ కెమెరాలు, త్రాగునీటి సౌకర్యం, ప్రత్యక్ష ప్రసారానికి ఎల్‌ఈడీ స్క్రీన్లు, వైద్య శిబిరాలు, అంబులెన్సు, తగిన పోలీస్ బలగాలు, అగ్నిమాపక భద్రత, అన్ని ప్రజా భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. భక్తులు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జాతరలో పాల్గొనేలా ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## పోలీసులు సామాజీక సేవల్లోనూ పాల్గోనాలి

విశాఖపట్నం విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, పోలీసులు కేవలం విధి నిర్వహణకే పరిమితం కాకుం డా సామాజిక సేవల్లోనూ క్రియాశీల క భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మానవ సేవే మాధవ సేవగా భావించి, ప్రతి ఒక్కరూ తమకు ఉన్నంతలో తోటివారికి సహాయం చేయాలని ఆయన ఆకాంక్షించారు.ఆయన టూటౌన్ లా అండ్ ఆర్డర్, క్రైం పోలీస్ స్టేషన్లను సందర్శించారు. ఈ సందర్భంగా డీసీపీ-1 మణికంఠ చందోలు, ఏసీపీలు లక్ష్మణమూర్తి, నరసింహమూర్తి, సీఐ ఎర్రం నాయుడు, ఇతర అధికారులు సీపీకి ఘన స్వాగతం పలికారు.అనంతరం పలు సేవా కార్యక్రమాల్లో పాల్గోన్నారు.ఈ సందర్బంగా పలువురు వృద్దులకు పండ్లను పంపిణీ చేశారు

## వంగవీటి మోహన రంగా ఆశయ సాధనకు కృషి చేద్దాం రావి శ్రీనివాస్

తణుకు సామాజిక ఉద్యమకారులు- అణగారిన వర్గాల ఆశాజ్యోతివంగవీటి మోహన రంగా తన జీవితాంతం సామాజిక పరివర్తన కోసం-బడుగుల ఆర్థిక విమోచన కోసం పోరాడారని,అట్టి మహనీయుని ఆశయ సాధనకు అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని రంగా సామాజిక సేన రాష్ట్ర కన్వీనర్ రావి శ్రీనివాస్ కోరారు. డిసెంబర్-26 వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా రంగా విగ్రహానికి పలువురు రాధా-రంగా మిత్రమండలి అభిమానులతో కలిసి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పిస్తూ ఆ మేరకు వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రావి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ,మోహనరంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం- శ్రామిక వర్గ ప్రజల ప్రయోజనాల కోసం నిరంతరం పాటుబడ్డారన్నారు. ఆధిపత్య-పెత్తందారీ వర్గాల అణచివేత-పీడన- దోపిడీల నుండి పేదలు-బడుగులను అన్ని విధాల రక్షించేందుకు,వారి హక్కుల పరిరక్షణ కోసం పోరాడారన్నారు. విజయవాడలో కొండ ప్రాంత ప్రజల ఇండ్ల పట్టాలు-త్రాగునీరు-రోడ్లు-డ్రైనేజీ వంటి సమస్యలతో పాటు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారన్నారు. కుల-మత- ప్రాంతాలకు అతీతంగా ప్రజల అవసరాలు-ఆకాంక్షలు నెరవేర్చేలా, అందరితో తలలోని నాల్కలా ఉంటూ,బెజవాడ బెబ్బులిగా అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని వారు చూరగొన్నరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంఘాలకు చెందిన నాయకులతో పాటు రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ జంగాల సింగరయ్య యాదవ్, రాష్ట్ర కో చైర్మన్ వలవల శ్రీధర్ నాయుడు, కాకిలేటి హరినాథ్, దా నా గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మధ్యప్రదేశ్ గ్యాంగ్ ను అరెస్ట్ చేసిన పోలీసులు

అనంతపురం పోలీసులు మధ్యప్రదేశ్ గ్యాంగ్ ను అరెస్ట్ చేసారు. ఐదు కంట్రీ మేడ్ పిస్టోళ్లు,1 ఖాళీ మ్యాగజైన్, 30 లైవ్ బుల్లెట్లు, 3 ఖాళీ బుల్లెట్ షెల్స్ స్వాధీనం చేసుకున్నారు. మధ్యప్రదేశ్ ముఠా సభ్యులు జిమ్ ఓనర్ రాజశేఖర్ కు గన్ విక్రయించారు. కుటుంబ తగాదాల నేపథ్యంలో కాల్చిపారేస్తానంటూ భార్యను గన్ తో రాజశేఖర్ బెదిరించాడు. దాంతో రాజశేఖర్ భార్య మనీషా పోలీసులకు ఫిర్యాదు చేసింది. మనీషా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి రాజశేఖర్ ను అదుపులోకి తీసుకుని విచారణ చేసారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్ లో గన్ కొనుగోలు చేసినట్లు పోలీసుల విచారణలో రాజశేఖర్ అంగీకరించాడు. పోలీసులు మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ కు వెళ్లి ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు.

## అయ్యప్ప భక్తుల బస్సుకు ప్రమాదం

అన్నమయ్య శబరిమల నుండి హైదరాబాద్ వస్తున్న అయ్యప్ప భక్తుల బస్సుకు ప్రమాదం సంభవించింది. అన్నమయ్య జిల్లా సాంబేపల్లి వద్ద డివైడర్ను మినీ బస్సు ఢీకొట్టి బోల్తా పడింది. ప్రమాదం సమయంలో మినీ బస్సులో 15 మంది భక్తులు వున్నారు. డ్రైవర్, కొంత మంది భక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయి.

# బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నేత అనిల్ రెడ్డి



హైదరాబాద్ హైదరాబాద్లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ డివిజన్కు చెందిన కాంగ్రెస్ నాయకుడు అనిల్ రెడ్డి శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గత కొన్ని రోజులుగా వాడుతున్న అసభ్యకర భాష మరియు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పట్ల చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## ఘనంగా పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు జన్మదిన వేడుకలు

ఎమ్మెల్యే శ్యాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు రాతన ఈరమ్మ,మైరాముడు.



తుగ్గలి: పత్తికొండ నియోజకవర్గం శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కేఈ శాంబాబు పుట్టినరోజు సందర్భంగా తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు రాతన ఈరమ్మ,రాతన మైరాముడు హైదరాబాదులోని ఎమ్మెల్యే శ్యాంబాబు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియజేశారు.అదేవిధంగా మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి సతీమణి,ఎమ్మెల్యే కె.యి శాంబాబు తల్లి పద్మావతి ను తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు రాతన ఈరమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో దూరం నుండి తన నివాసానికి వచ్చి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేసిన ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.తుగ్గలి మండల పరిధిలోని గల అన్ని గ్రామాల యందు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా కేకును కత్తిరించి శ్యాంబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# బస్కి పంచాయితీ నిధుల దుర్వినియోగంపై వెంటనే విచారణ చేయాలి.సిపిఎం నాయకులు




అరకులోయ పత్రిక విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు బురిడీ దశరథ్ మాట్లాడుతూ,బస్కి వైసిపి సర్పంచ్ పాడి రమేష్ అభివృద్ధి పేరుతో బస్కి పంచాయితీ 15వ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం చేసిన నిధులపై సమగ్ర విచారణ చేయాలి.డిసెంబర్ నెల 5వ తేదీన పాడేరు స్పందన మీ కోసం కార్యక్రమం లో క్లాప్ మిత్ర లు పంచాయతీ ప్రజలు సిపిఎం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. పిర్యాదును స్పందించిన డిపిఓ వెంటనే విచారణ చేపడతామని చెప్పి ఈరోజు వరకు విచారణ చేపట్టలేదు కనీసం మండల అభివృద్ధి అధికారి వారికి కూడాను నిధుల దుర్వినియోగంపై చేసిన ఫిర్యాదు సమాచారం ఇప్పటివరకు తెలియజేయలేదు పనిచేసిన క్లాప్ మిత్రలకు కూలి చెల్లించకుండా నిధులు డ్రా చేసి ప్రజల సొమ్ము దుర్వినియోగం జరిగిందని ఆదరాలతో సహా పాడేరు స్పందనకు ఫిర్యాదు చేశాము ఫిర్యాదుకి ఫలితం లేదు విచారణ అధికారులు నిర్లక్ష్యంపై పంచాయతీరాజ్ కమిషనర్ కి ఫిర్యాదు చేస్తాము అవినీతిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోతే పంచాయతీ కార్యాలయంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రజలు క్లాప్ మిత్రలు సిద్ధంగా ఉన్నారు. సుమారు 31 లక్షలు పైచిలుకు నిధులు దుర్వినియోగం జరిగింది వాటిపై ఎటువంటి సమగ్ర విచారణ చేయలేదు అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు అధికారం అడ్డం పెట్టుకొని నిధులు దుర్వినియోగం చేశారు అవినీతిపై విచారణ చేసి పంచాయతీ ప్రజలకు మోసం చేసిన పంచాయతీ అధికారులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్చేశారు పంచాయతీలో ఇప్పటివరకు ఏ ఒక్క విద్యుత్ స్తంభాలకు బల్బులు వెయ్యలేదు రిపేరు పేరుతో ఒకటికి రెండు మూడు సార్లు డబ్బులు డ్రా చేసి ఉన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి బస్కి పంచాయితీ నిధులు దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఈ పత్రిక సమావేశంలో కిల్లో అర్జున్ ,సమర్ధి డొంబు వంతల ప్రసాద్ పాల్గొన్నారు

## విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు ప్రారంభం. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, అందుకు చెకుముకి సంబరాలు, సైన్స్ ఫెయిర్ దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పద్మ నగర్ లోని పారమిత హెరిటేజ్ స్కూల్లో ఈనెల 26 నుండి 28 వరకు రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నారు.శుక్రవారం ఈ సంబరాల ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ ప్రతి అంశాన్ని శాస్త్రీయ కోణంలో ఆలోచించాలని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్, చెకుముకి సంబరాలు వంటివి ఉపకరిస్తాయని తెలిపారు. విద్యార్థుల్లో ప్రజల్లో మూఢనమ్మకాలను చెరిపివేస్తూ సైన్స్ కోణంలో అవగాహన కల్పిస్తున్న జనవిజ్ఞాన వేదిక సేవలు అభినందనీయమని తెలిపారు. నిత్యజీవితంలో రోజువారి కార్యక్రమాన్నీ సైన్స్ తో ముడిపడి ఉన్నాయని అన్నారు. విద్యార్థులు ముఖ్యంగా గణితం, సైన్స్ సబ్జెక్టులపై దృష్టి పెట్టాలని అన్నారు. నేర్చుకున్న అంశాలను నిత్యజీవితంలో సైన్స్ కోణంలో పరిశీలించాలని సూచించారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ తోటి విద్యార్థులతో చర్చించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు థియరీ పాఠాలతోపాటు ప్రాక్టికల్స్ పై దృష్టి సాధించాలని అన్నారు. అన్ని పాఠశాలల్లో సైన్స్ ప్రయోగశాలలను తప్పనిసరిగా ఉపయోగించాలని అన్నారు. మోడల్ స్కూల్ పిల్లలు సైన్స్ పట్ల చూపుతున్న ఉత్సాహం అభినందనీయమని, వారి ప్రయోగాలు, ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. పాఠశాలల్లో వివిధ అంశాల్లో విద్యార్థుల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన క్లబ్స్ సభ్యులు మరింత మంది విద్యార్థులు రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు.తాను గతంలో సైంటిస్ట్ గా పని చేసిన అనుకోని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్, జెవివి రాష్ట్ర కార్యదర్శి పి.మనీంద్రం, సీసీఎంబి మాజీ డైరెక్టర్ మోహన్ రావు, నిమ్స్ మాజీ డైరెక్టర్ ప్రసాదరావు, పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, చక్రపాణి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జె వి వి వైస్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, జె వి వి నాయకులు ఆనంద్ కుమార్, వెంకటేశ్వరరావు, రామచంద్రయ్య, శ్రీకాంత్, వరప్రసాద్, అందే సత్యం, సిహెచ్ రామరాజు,ఆర్ వెంకటేశ్వరరావు,ఎన్ దేవేందర్,గంగారాం,శంకర్, రమేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

## - 469 మంది కళ్యాణలక్ష్మీ మరియు షాదీముబారక్ రూ.4,69,54,404 విలువైన చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

ప్రజాబలం ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి. పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ,




కొత్తపల్లిగోరి, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మరియు గణపురం మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 469 మంది కళ్యాణలక్ష్మి మరియు షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.4,69,54,404 విలువైన చెక్కులను రేగొండ రైతువేదిక, చిట్యాల రైతువేదిక మరియు గణపురం జీపీ కార్యాలయ ప్రాంగాణంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయా చోట్ల మాట్లాడుతూ... పేద, మధ్య తరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు నిరుపేద కుటుంబాలకు వరంగా మారాయని అన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందుతుందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని, ముఖ్యంగా మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలల్లో ఆయా గ్రామాల సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.యాసంగికి చివరి ఆయకట్టు వరకు నీరందిస్తామన్న ఎమ్మెల్యే జీఎస్సార్...గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు నుంచి నీటిని దిగువకు యాసంగి పంటల సాగుకు నీటిని ఈరోజు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా యాసంగి పంట సాగు చేసుకునేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. గణపసముద్రం చెరువు నీటిని విడుదల చేయడం ద్వారా ఆయకట్టు పరిధిలోని పొలాలకు సరిపడా నీరు అందుతుందన్నారు. నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు రైతులకూ సమాన ప్రాధాన్యత ఇస్తూ సాగునీటి సరఫరా కొనసాగుతుందని, కాలువలు, డిస్ట్రిబ్యూటరీల నిర్వహణపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నీటి వృథా జరగకుండా పర్యవేక్షణ పెంచినట్లు పేర్కొన్నారు. రైతులే ప్రభుత్వానికి కేంద్రబిందువని, వారి సంక్షేమమే లక్ష్యంగా సాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## మంత్రి ఆనంను కలిసిన టీడీపీ నేతలు

నెల్లూరు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా నెల్లూరు జిల్లా టీడీపీ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీద రవిచంద్ర యాదవ్, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి కలిశారు.నెల్లూరులో ఆనం కార్యాలయంలో జరిగిన ఈ ఆత్మీయ సమావేశంలో టీడీపీ బలోపేతంపై చర్చించారు.బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి ఆనం ... పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చెయాలని కోరారు.



# టిడిపిలో కష్టపడ్డ వారందరికీ గుర్తింపు



రాయచోటి, తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందని కార్యకర్తలు నాయకులు వారి చేసిన సేవలను గుర్తించి టిడిపి అధిష్టానం తగిన పదవులు ఇస్తోందని రాయచోటి టిడిపి నియోజకవర్గ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు .శుక్రవారం రాజంపేట పార్లమెంటు పరిధిలో పదవులు పొందిన పలువురు టిడిపి నేతలు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ని కలిసి సెలవులతో సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూరాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రామాపురం టిడిపి అధ్యక్షులు గాలివీటి సురేందర్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటరమణ లుకృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల టిడిపి అధిష్టానం పార్లమెంట్ కమిటీలు ప్రకటించగా అందులో పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంపల వెంకటరమణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాయచోటి లోని టిడిపి పార్టీ కార్యాలయంలో లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రామాపురం టిడిపి అధ్యక్షులు గాలివీటి సురేందర్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటరమణ లు శాలవ కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో టిడిపిని బలోపేతం చేయాలని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి పార్టీని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవదర్శన్ రెడ్డి, కుమ్మరపల్లి టిడిపి నాయకులు నందలూరు కోటిరెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి రామకృష్ణ గౌడ్, కదిరి నరసింహులు, రామాపురం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు పోశాల దర్బార్, నాయకులు పోశాల శ్రీనివాసులు, పో శాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారుశుక్రవారం మండలంలోని కస్తూరిరాజుగారిపల్లి గ్రామంలో గల టిడిపి సీనియర్ కార్యకర్త బడుగు రామయ్య సోదరుడు నరసింహులు మృతి చెందడంతో వారి భౌతికకాయానికి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ మమతారెడ్డి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డిరాయచోటి టీడీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతనంగా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాధ్యతలు చేపట్టిన మమత లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అభినందనలు తెలుపుతూ సత్కరించారు. పార్టీ కి ఆమె చేసిన సేవలకు తగిన పదవి లభించిందని, పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మమతా మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నాకు పదవి ఇవ్వడం ఆనందంగా ఉందని ఇది మరింత బాధ్యతను పెంచుతుందని పేర్కొన్నారు రాబోయే కాలంలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుమార్ రెడ్డి, శివారెడ్డి మండల టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు..పట్టణంలోనే మదనపల్లి రోడ్డు నందుగల డాక్టర్ రామరాజు ఇటీవల ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని వారి ఇంటి దగ్గరికి వెళ్లి వారిని పరామర్శించి,ధైర్యం చెప్పిన నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి.పట్టణంలోనే మంత్రిక్యాంప్ కార్యాలయం నందు నియోజకవర్గంలోని లక్కిరెడ్డిపల్లి మండలానికి చెందిన రమ్యతేజ ను రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి గా నియమించడానికి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులుమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నియోజకవర్గం టీడీపీ నాయకులు డాక్టర్ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు.ఈ సందర్భంగా రమ్య తేజ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలవతో సన్మానించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ లో కష్టపడిన ప్రతి ఒక్కరికీ కచ్చితంగా గుర్తింపు ఉంటుంది అని, పార్టీ కోసం పని చేయడం గొప్ప అదృష్టం గా భావిస్తున్నాను అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మదనమోహన్ మరియు పట్టణ టిడిపి అధ్యక్షుడు బోనమల ఖాదరవల్లి మరియు కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి ఎంవి రమణ యాదవ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రాయచోటి టీడీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతనంగా పార్టీ కార్యదర్శి బాధ్యతలు చేపట్టిన ఎంవి రమణ యాదవ్కు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అభినందనలు తెలుపుతూ సత్కరించారు. పార్టీ కి ఆయన చేసిన సేవలకు తగిన పదవి లభించిందని, పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమణ యాదవ్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నాకు పదవి ఇవ్వడం ఆనందంగా ఉందని ఇది మరింత బాధ్యతను పెంచుతుందని పేర్కొన్నారు రాబోయే కాలంలో పార్టీ బలోపేతానికి మరింత కృషి కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎండపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు జనార్దన్ రెడ్డి, కాలేజీ రాజా, ఎరికిల డెవలప్మెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కంప శేఖర్, సోడి వెంకటేశ్వర యాదవ్ పాల్గొన్నారు

# 18వ సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి



కొత్తపల్లి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు, ఉద్యోగులకు, ప్రజలకు వ్యతిరేకంగా చేపడుతున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం చేసుకునేందుకు విశాఖపట్నం లో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరిగే సిఐటియు అఖిల భారత మహాసభలలో చర్చించి భవిష్యత్ కార్యాచరణకు కార్మికులను ఉద్యోగులను ఐక్యం చేయడం జరుగుతుందని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి రామ్ నాయక్, నాయకులు గోపాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు, మండల కార్యదర్శి దినేష్ లు అన్నారు. కొత్తపల్లి మండల కేంద్రంలో మహాసభలు జయప్రదం చేయాలని ప్రచార జాత నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 12 సంవత్సరాల కాలంలో కార్మికులను నయా బానిసలుగా చేసే విధానాలను అమలు చేస్తుందని ముఖ్యంగా బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోర్టులుగా కుదింపు చేసి కార్మికులను నయా బానిసలుగా పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన విధానాలను చేస్తుందని అదేవిధంగా ప్రపంచ దేశాల సైతం ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేస్తుంటే మన దేశంలో 13 గంటల పాటు పని విధానాన్ని అమలు చేయాలని ఇప్పటికే వివిధ రాష్ట్రాలకు నోటి పై చేయడాన్ని రాష్ట్రాలు అమలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన బిఎస్ఎన్ఎల్, రైల్వే, రక్షణ ,ఎల్ఐసి, పోస్టల్, బ్యాంకు లాంటి సంస్థలను పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పి జెప్పి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందని వీటివలన ప్రజలకు అనేక ఇబ్బందులు రాబోయే కాలంలో ఎదురవుతాయని, వీటి పైన గత మూడు సంవత్సరాల కాలంలో సిఐటియుగా చేసిన పోరాటాలను సమీక్షించుకుని రాబోయే కాలంలో మరో మూడు సంవత్సరాలకు అనుగుణంగా బిజెపి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు చేసే దుర్మార్గమైన విధానాలకు వ్యతిరేకంగా కార్మికులను ఉద్యోగులను ప్రజలను చైతన్యపరిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. నాలుగవ తేదీ మహాసభల అనంతరం విశాఖపట్నంలో లక్షలాది మంది కార్మికులు ఉద్యోగులతో భారీ బహిరంగ సభ జరిపి ప్రభుత్వానికి ఒక హెచ్చరిక పంపించేలా కదం తొక్కుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం

నంద్యాల జిల్లాలో తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుపతి నుంచి హైదరాబాద్ వెళుతున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను దాటి ఎదురుగా ఉన్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సును ఢీకొట్టింది. ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల- బత్తలూరు మధ్య జాతీయ రహదారిపై ఈ ఘటన జరిగింది. కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రైవేట్ బస్సు హైదరాబాద్ నుంచి పుదుచ్చేరికి వెళ్తోంది. బస్సులోని ప్రయాణికులు క్షేమంగా బయటపడ్డారు. వారిని వేరే బస్సులో వారి గమ్యస్థానాలకు తరలించారు. ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ కుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతులను హైదరాబాద్‌లోని నిజాంపేట్‌కు చెందిన గుండేరావు, శ్రావణ్, నరసింహ, బన్నీగా గుర్తించారు.

# బనగానపల్లె పట్టణంలో పర్యటించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి...



కొలిమిగుండ్ల బనగానపల్లె పట్టణంలో శుక్రవారం నాడు రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటించారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన పలు అభివృద్ధి పనులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. శిధిలావస్థకు చేరుకున్న పాత ఎమ్మార్వో భవనాన్ని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పరిశీలించారు. పాత ఎమ్మార్వో భవనానికి మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులోకి చేస్తామని మంత్రి అన్నారు. అనంతరం రేషన్ గోడౌన్ లో ఉన్న సరుకులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్ రెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణమే,వర్గ రహిత లక్ష్యమే సీపీఐ పార్టీ ధ్యేయం

## సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం



కోరుట్ల, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం, హక్కుల కోసం సమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా వర్గ రహిత దోపిడీ నిర్మూల కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలబడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం తెలిపారు.శుక్రవారం కోరుట్ల డివిజన్ కేంద్రంలో సీ ప్రభాకర్ భవన్ లో అల్లా మయ్య గుట్ట భగత్ సింగ్ నగర్ కాలనీలో ఆయన సిపిఐ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించి నేటికీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.. స్వాతంత్ర పోరాట ఉద్యమంలో సంపూర్ణ స్వాతంత్రం కొరకు బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుంచి రాళ్లదోలుటకు సీపిఐ పార్టీ కీలక పాత్ర పోషించింది అన్నారు. ప్రజలు కూలీలు రైతుల సమస్యల కోసం పార్లమెంటు పంతా నిన్ను కొని ప్రజల పక్షాన ప్రత్యక్ష పరోక్ష పోరాటాలు నిర్వహించిందన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజం రాచరిక పాలనకు వ్యతిరేకంగా పోరాట త్యాగాలు చేసిందన్నారు.. ఈ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4000 మంది మూడు వేల గ్రామాలు విముక్తి పొందాయని 10 లక్షల భూమిని పేదలకు పంచబడ్డదని ఎందరో త్యాగాలు ఫలితంగా ఎర్రజెండా ప్రజల పక్షాన నాడు నేడు వరకు ఉన్నదన్నారు.. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎండి మౌలానా, బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు ,సిపిఐ పట్టణ నేతలు ఎండి ముఖ్రం, ఏన్నం రాధా ,మచ్చ గరుడాద్రి, రామిల్ల రాంబాబు, మనోహర్,అందే వంశీకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా నేతలు ఎండి సమీర్, ఘని మహమ్మద్ అలీ, సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయం అధ్యక్షులు రాస భూమయ్య, కొక్కుల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ సిటీజేన్లు,పెన్షనర్లు సమాజ మార్గదర్శకులు.

## జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల :సీనియర్ సిటీజేన్లు,పెన్షనర్లు సమాజానికి మార్గదర్శకులని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎమ్.సంజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ రూపొందించిన 2026 డైరీలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హరి అశోక్ కుమార్ కోరిన సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ సమస్యల పరిష్కారం,సంక్షేమం కోసం వారి సంఘాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,అసంఘాల ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథము,పి.సి.హన్మంతరెడ్డి,వెల్ముల ప్రకాష్ రావు తదితరులు చేస్తున్న సేవలను అభినందించారు. సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ కోసం ప్రత్యేక సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలని,జిల్లా కేంద్రంలో ఒక ఎకరం ప్రభుత్వ స్థలాన్ని సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా భవనం కోసం కేటాయించాలని,నిర్మాణంకు నిధులు మంజూరు చేయించాలని,2024 ఏప్రిల్ నుంచి రిటైర్మెంట్ అయిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు పెన్షనరీ ప్రయోజనాలు వెంటనే చెల్లింపు జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,పెన్షనర్స్ జిల్లా సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము,సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్ల నాయకులు పూసాల అశోక్ రావు,కే.సత్యన్నారాయణ, వెలముల ప్రకాశ్ రావు,సిగిరి తిరుపతి, ఎమ్.డి.యాకూబ్,మానాల కిషన్,కట్ట గంగాధర్,కందుకూరి సత్యనారాయణ,ఎండి.ఏక్బాల్,సయ్యద్ యూసుఫ్,బి.రాజేశ్వర్,నాయిని సంజీవ రావు, విఠల్,పబ్బా శివానందం,వొజ్జల బుచ్చి రెడ్డి,జిల్లా,డివిజన్ల,మండలాల సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈ నెల 30 న ముదిరాజ్ సర్పంచుల సన్మాన కార్యక్రమం



హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 30న రవీంద్రభారతిలో జరగనున్న "ముదిరాజ్ సర్పంచుల సన్మాన కార్యక్రమం" పోస్టర్ను ఈ రోజు సిద్దిపేట జిల్లా కేంద్రం లో ప్రెస్ క్లబ్ లో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ హాజరవుతారని, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికైన ముదిరాజ్ సర్పంచులను గౌరవప్రదంగా సన్మానించడం ద్వారా సమాజంలో రాజకీయ చైతన్యాన్ని మరింత బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ తెలిపారు.అన్ని రాజకీయ పక్షాలకు అతీతంగా, సామాజిక ఐక్యతకు ప్రతీకగా ఈ సన్మాన సభ నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రతీ ఒక ముదిరాజ్ బిడ్డ ఈ కార్యక్రమానికి విచ్చేసి సన్మాన సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆవిష్కరణ కార్యక్రమంలో ముదిరాజ్ సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు మరియు స్థానిక ముదిరాజ్ నాయకులు గుమ్మడి శ్రీశైలం ముదిరాజ్, బుచ్చెళ్ళు రవి ముదిరాజ్, మల్కి నరసింహులు ముదిరాజ్, పల్లె రాజు ముదిరాజ్, చింతమడక రాజన్న ముదిరాజ్, దత్తు ముదిరాజ్, పిల్లి నారాయణ ముదిరాజ్ చంది శ్రీనివాస్ ముదిరాజ్, పిల్లి నర్సింలు ముదిరాజ్, బుస వంశీ, నవీన్ ముదిరాజ్ మరియు ముదిరాజ్ కులసంఘాల రాష్ట్ర నాయకులు మరియు ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 26 డిసెంబర్ 2025**పేరుకు పెద్ద ఉరికి దిబ్బ మాదిరి భారత దేశంలోనే అతి పెద్ద నగరంగా తీర్చి దిద్దుతామని ప్రగల్భాలు పలుకుతూ తలపెట్టిన కార్యక్రమాన్ని కనీసం స్థానికుల ప్రజాభిప్రాయ సేకరణ కావించకుండా ప్రజా స్వామ్యాన్ని పరిహాసం చేస్తు ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని 27 అర్బన్ మున్సిపాలిటీలను, 51 గ్రామ పంచాయితీలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని ప్రారంబిక జి.ఓ 264 విడుదల చేయడం జరిగినది. అటు పిమ్మట నామ మాత్రముగా అందుకు సంబంధించి ప్రజల నుండి అభ్యంతరాలు కోరగా 5935 అభ్యంతరాలు రాగా సరియైన కారణాలు చూపకుండా 4891 అభ్యంతరాలను తిరస్కరించడం భావ్యం కాదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఎవరి ప్రమేయం లేకుండా తోచిన విధముగా అభ్యంతరాలను పరిగణల లోకి తీసుకోకుండా ఏడ్చే వాడి కళ్ళు తుడిచినట్టు 1044 అభ్యంతరాలను సరి అయినవిగా గుర్తించినట్లు తెలియ జేసినను, స్థానిక అధికార పార్టీ పాలక పక్షం నాయకులు అంతా తామే వెలుగ బెడుతామని విర్రవీగుతూ సంకలు కొట్టుకొనీ రెండు డివిజన్ లను కనీసం మూడు లేదా నాలుగు డివిజనులు చేయగల సత్తా తమకే ఉన్నదని ప్రగల్భాలు పలికిన అధికార పార్టీ స్థానిక నాయకులు ఏమీ సాధించలేక వెళ్ళకిలా పడడం చూస్తుంటే వారి సత్తా ఏపాటిదో తేటతెల్ల మయినది. చివరగా ఎవరి ప్రమేయం లేకుండా అందరి మాటలు పెడచెవిన పెట్టీ జవాబులు ఇవ్వకుండా ఏకపక్ష నిర్ణయాలతో ఎట్టకేలకు ఏక మొత్తంగా అన్ని అభ్యంతరాలను తుంగలో త్రొక్కి, విమర్శలను త్రోసిరాజని, నిర్దాక్షిణ్యముగా రక్కసి పాలనలో భాగముగా హైదరాబాద్ ను ముచ్చటగా మూడు ముక్కలుగా వీలనము చేస్తూ ఫైనల్ జి.ఓ.ఎం.స్ 292 ను విడుదల చేయడం దారుణమని ప్రజలతో పాటు భారత రాష్ట్ర సమితి స్థానిక నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, బండమీది మల్లేష్, దస్తగిర్, శ్రీధర్, సుమనళిని, నరేష్, నగేష్, మోహిసిన్, జహంగీర్, నసీర్, జమీర్, సంపత్, రాజ్ కుమార్, అజ్జు, బిందు, రేఖ, దేవి ప్రియ తది తరులు వాపోయారు, తత్ ఫలితముగా స్థానికంగా ఇక్కడి ప్రాంతం గ్రేటర్ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ గా మార్పిడి గావిస్తూ అందులో భాగముగా శేరిలింగంపల్లి జోన్ అంతర్భాగమైన నార్సింగి సర్కిల్ పరిధిలోని 127 డివిజన్ మణికొండ మరియు 128 డివిజన్ నెక్నంపూర్ పురజనులుగా వ్యవహరించ బడుతారని తెలియ పరచినారు.

# సంగారెడ్డి జిల్లా సింగూర్ డ్యాం పై ఫోకస్ పెట్టిన సర్కారు

## ప్రాజెక్టులో 10 టీఎంసీల నీరు ఉంచి పనులు ప్రారంభించాలని యోచాణ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 26 ప్రజాబలం సంగారెడ్డి జిల్లా :** ఉమ్మడి మెదక్ జిల్లాలోని పుల్కల్ మండల పరిధిలో గల, అతిపెద్ద ప్రాజెక్టు అయినా బాగారెడ్డి సింగూర్ డ్యాంకు, గతంలో కురిసిన భారీ వర్షాలకు ప్రాజెక్టు నిండుకుండలా మారి, డ్యాం రివట్మెంట్ దెబ్బ తిన్నదని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని ( నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ) పలుమార్లు సూచించిన , చివరికి తెలంగాణ ప్రభుత్వం సింగూర్ డ్యాం పై దృష్టి సారించింది,, ఇట్టకేలకు ప్రాజెక్టుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, తెలంగాణ ప్రభుత్వం, అధికారులను ఆదేశించింది, డ్యామ్ రిపేరుకు 26,కోట్లు, ఇతర పనులకు 61,కోట్లు మంజూరు



చేసింది, ఈ క్రమంలోనే డ్యామ్ ఆనకట్ట మరమ్మతుల కోసం, అధ్యయన కమిటీ రంగంలోకి దిగింది, ఓఎంసీ చైర్మన్, హమ్మద్ హుస్సేన్, మిషన్ భగీరథ ఈఎస్ఇ, కృపాకర్ రెడ్డి, హైదరాబాద్ మెట్రో వాటర్ టెక్నికల్ డైరెక్టర్, సుధీర్ రెడ్డి, సారథ్యంలోని కమిటీ సింగూర్ డ్యాం ను సందర్శించింది, సింగూర్ డ్యామ్ ను పూర్తిగా ఖాళీ చేసి, మరమ్మత్తులు చేయాలా, లేదా కాపర్ డ్యాం నిర్మించి, పనులు చేపట్టాలా, అనే అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించింది, ఒకవేళ ప్రాజెక్టు ఖాళీ చేస్తే, దానివల్ల తలెత్తే త్రాగునీటి ఇబ్బందులు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, సాధ్య సాద్యాలపై, అధ్యయన కమిటీ చర్చించింది, సింగూరు డ్యామ్ లో ప్రస్తుతం 16, టీఎంసీలు నీరు ఉండగా, వాటిలో ఆరు టీఎంసీల నీటిని దిగువకు వదిలి, మరమతులు చేసే యోచనలో నీటిపారుదల శాఖ ఉన్నట్లు తెలుస్తోంది.......

# ఖమ్మం కతోలిక బిషప్ హౌస్ లో క్రిస్మస్ ఆత్మీయ విందు

**పాల్గొన్న పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు.**

**క్రిస్మస్ శుభ సందేశాన్ని అందించిన మేత్రాసన పీట అధిపతి డాక్టర్ శ్రీ శ్రీ బిషప్ సగిలి ప్రకాష్**

**మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి తరపున పాల్గొన్న తంబూరి దయాకర్ రెడ్డి**









**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 26 (ప్రజాబలం)** ఉమ్మడిగా క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ పంచారు. పాల్గొన్న ప్రముఖులు ప్రజా ప్రతినిధులు అధికారులు. వీరు, తంబురా దయాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు మంత్రిగారి కార్యాలయ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం అడిషనల్ సి పి.రామానుజం సూర్యాపేట అడిషనల్ ఎస్పి జనార్దన్ రెడ్డి ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం మున్సిపల్ మేనేజర్ జి శ్రీనివాసరావు విద్యుత్ శాఖ డీఈ టెక్నికల్ సిహెచ్ బాబురావు విద్యుత్ రూరల్ డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ నాగేశ్వరావు ఐఓబి బ్యాంక్ మేనేజర్ హరిబాబు ఖమ్మం కతోలిక బిషప్ హౌస్ నందు క్రిస్మస్ పర్వదిన సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులను ప్రభుత్వ అధికారులను ఆహ్వానించి క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ ప్రేమ సందేశాన్ని అందించి ,రెండు ఉమ్మడి జిల్లాలలో సంఘము ద్వారా చేయుచున్న సేవలను వివరించి, ప్రజలకి సేవ చేయటం ఎంతో ధన్య జీవితం అని ప్రజాక్షేత్రంలో సేవ చేయుచున్న ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు సేవలను ప్రశంసిస్తూ పీఠాధిపతి వీరిని సన్మానం చేసి ఉన్నారు ఏసుక్రీస్తు పర్వదినం సర్వమానవాళికి ప్రేమ సేవ చేయాలని నేర్పిస్తుందని సందేశం ఇచ్చారు.అలాంటి సేవ పరోక్షంగ చేసే ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను ఆహ్వానించి వారిని సన్మానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని బిషప్ శ్రీ సగిలి ప్రకాష్ పేర్కొన్నారు ముందుగా కోశాధికారి రెవరెండ్ ఫాదర్ ఐజక్ ఆహ్వానం పలికినారు. బిషప్ సెక్రెటరీ ఫాదర్ విజయ్ బైబిల్ వాక్యం లను ఆలపించారు ఈ కార్యక్రమంలో ఫాదర్ టీ శౌరి ఫాదర్.బి. జయరాజు ఫాదర్ జోన్నిస్ ఫాదర్ లు, సిస్టర్ లు,సెమినరీ ఫాదర్ లు లేటీ సంఘ పెద్దలు ఎం .ప్రసాద్ సల్మాన్ రాజు కె. ప్రసాద్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా క్రిస్మస్ గేయాలను ఫాదర్ జి సురేష్ నిర్వహణలో ఖమ్మం నార్త్ ప్యారిస్ వారు అలరించినారు. అనంతరం అందరూ ఆత్మీయ ప్రేమ విందులో పాల్గొన్నారు

# క్రిస్టమస్ సందర్భంగా కేక్ కటింగ్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 26 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** టేక్మాల్ మండల కేంద్రంలోని, ఉన్నటువంటి చర్చికి, క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు, శ్రీ దామోదర్ రాజనర్సింహ,పంపినటుశీవటి కేకును,చర్చి ఫాదర్ తో కట్ చేయించి, పండుగ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేసి,చర్చియొక్కఫాదర్ను సన్మానించడం జరిగింది, ఈకార్యక్రమంలో టేక్మాల్ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్, టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్, కాంగ్రెస్ నాయకులు మణి కిషన్, ఆశీలి, సాగర్, పాపయ్య, భక్తుల కిషోర్, ఉప సర్పంచ్ శంకరయ్య, సోలాపురం రాజు, సాయి శేషు, చింత శివ, గుమ్మడి దేవేందర్, నరేందర్, చింత దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆయుష్ ఆరోగ్య యోగ సెంటర్లో జన్మదిన వేడుక

## యోగా శిక్షకులు ఎలిగేటి కృష్ణ మొక్క బహుకరణ



**వేములవాడ ప్రజాబలం దినపత్రిక డిసెంబర్ – 26**వేములవాడ పట్టణంలోని ఆయుష్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో యోగ శిక్షకులు ఎలిగేటి కృష్ణ పంపరి కౌశిక జన్మదినం సందర్భంగా రాణఫల మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు యోగాతో పాటు వారి ప్రతి పుట్టిన రోజుకి ఒక మొక్కను నాటితే అది మన ఆరోగ్యాన్ని అన్నివిధాల కాపాడుతుందని మొక్క మనిషియొక్క రక్షణకు ఎంతగానో దోహదపడుతుందని మనిషి వంద సంవత్సరాలు జీవనం కొనసాగిస్తే మొక్క కొన్ని వేల సంవత్సరాలు బ్రతుకుతుంది అని మంచి ప్రకృతితోపాటు ఎన్నో ఆరోగ్య మూలికల తయారీకీ పనిచేస్తుందని వారన్నారు ఈ కార్యక్రమంలో పంపరి దేవయ్య, నరసింహాచారి, ఎర్రం సంతోష్, పంపరి కృతిక్, రాజ్వీక, ధన్య శ్రీ, ఆద్యశ్రీ, నైన శ్రీ, వేద్యశ్రీ, పోతా రెడ్డి, క్రితిక్, కౌశిక్, తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఉప్పల్ జోనల్ కమిషనర్గా బాధ్యతలు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 26:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా శుక్రవారం ఉప్పల్ జోనల్ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె కార్యాలయ సిబ్బందితో సమావేశమై ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# సైబర్ మోసంతో వేములవాడ వాసికి 13 లక్షల టోకార.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణంలో సైబర్ నేరగాండ్ల చేతిలో మోసపోయి 13 లక్షలు పోగొట్టుకున్న సంఘటన వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే వేములవాడ పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన ఆవునురి భాస్కర్ కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో లైన్మెన్ గా పనిచేస్తున్నాడు. అతడి మొబైల్ ఫోన్ కు ఇటీవల ఏపీకే ఫైల్ రాగా దానిపై క్లిక్ చేశాడు. దీంతో అతడి మొబైల్ హ్యాక్ అయి, అతని బ్యాంకు వివరాలు మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోయింది. తర్వాత అతడి హెచ్ డి ఎఫ్ సి, యూనియన్ బ్యాంక్ అకౌంట్ ల నుంచి మొత్తం రూపాయలు 13.25 లక్షలు కట్ అయ్యాయి. దీనిని గ్రహించిన బాధితుడు వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలభిషేకం

## 7450 కోట్ల విధులతో 4 లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల నియోజకవర్గంలో 7450 కోట్ల రూపాయలతో 4 లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేసిన మంచిర్యాల శాసన సభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు, మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు చిత్ర పటాలకు లక్షెట్టిపేట,దండేపల్లి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం. శుక్రవారం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...లిఫ్ట్ ఇరిగేషన్ కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు చొరవతో నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్ కు 7450 నిధులతో రావడానికి చేసిన వారికి పాలభిషేకం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర చైర్మన్ కోట్నక తిరుపతి, పంచాయతీ రాజ్ శాఖ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, ఆర్ టి ఐ నెంబర్ అంకతి శ్రీనివాస్,సీనియర్ నాయకులు మొటపలుకుల గురువయ్య,ముత్తె నారాయణ,ఎండీ ఆరిఫ్,చెల్ల నాగభూషణం,సర్పంచ్ లు చుంచు నగేష్, నలిమేల రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మర్పల్లిలోస్వర్గీయ గడ్డం శైలజ,కునివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 26 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి: తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ,సతీమణి కీర్తిశేషులు గడ్డం శైలజా,వారి ఐదవ వర్ధంతి సందర్భంగా మర్పల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ,కార్యాలయంలో అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్,ఆధ్వర్యంలో వారికి ఘన నివాళులు అర్పించారు,శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటాన్ని ఏర్పాటుచేసి, పూలను వేసి ఘన నివాళులు అర్పించారు, కాంగ్రెస్ పార్టీ నాయకుల ను కార్యకర్తలను ఎంతగానో ఆదరించేదని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే వారని, గుర్తు చేసుకున్నారు, వారు ప్రజల పట్ల చూపించిన ఆప్యాయత, అనురాగాలు,మరువలేనివి అనిచెప్పుకొచ్చారు,ఆమహనీయ మాతృమూర్తి, చూపించిన స్నేహం ,త్యాగం,అనురాగం,వెలకట్టలేనిదని ఆమాతృమూర్తిని, స్మరించుకున్నారు, ఈకార్యక్రమంలో మర్పల్లి, సర్పంచ్ ఎం,రామేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సుభాష్ యాదవ్, నాగేష్ దివాకర్, పాండు నాయక్, నర్సింలు యాదవ్, శేఖర్ యాదవ్, రతన్, రవీందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్, ఈశ్వర్, నందు, సలీం ఖాన్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మర్పల్లి సర్పంచ్ రామేశ్వర్, ను ఘనంగా సన్మానించిన పట్లూర్ సర్పంచ్ , నాయకులు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం మర్పల్లి సర్పంచ్ రామేశ్వర్ ను ఘనంగా సన్మానించిన పట్లూర్ సర్పంచ్ భాను పరశురాం మాజీ ఎంపీటీసీ రాజు వీర శైవ లింగాయత్ సంఘ సభ్యులు చాట్ల రాకేష్ వార్డు మెంబర్ గోవర్ధన్ సర్పంచి రామేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఆనందం వ్యక్తపరిచినట్టు తెలిపారు మండల సర్పంచ్ లు అందరూ కలిసి మండలాన్ని వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆశీర్వాదంతో మండలాన్ని ఆదర్శ మండలగా చూడాలని కోరిక అని మర్పల్లి టౌన్ సర్పంచ్ రామేశ్వర్ ఆనందం వ్యక్తపరిచారు



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** గాంధీ భవన్ లో మాజీ రాష్ట్రపతి శంకర్ డయల్ శర్మ వర్ధంతి, మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన టీపీసీసీ ఉపాధాయక్షులు కూమార్ రావ్ ,ఎఐసీసీ ఓబీసీ కోఆర్డినేటర్ నిర్మల్ కూమార్ యాదవ్ ,ఫిషరీస్ కార్పోరేషన్ ఛైర్మెన్ మెట్టు సాయికూమార్ ,కైలాష్ కూమార్, నర్సింగ్‌రావ్‌నేత, సయ్యద్ అమీర్ తదితరులు



# రావులపల్లి ఆడబిడ్డ పెళ్లి కానుకగ రూ 16,000 ఇస్తున్న గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 26(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి టిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ రావులపల్లి గ్రామ సర్పంచ్ఆడబిడ్డ పెండ్లికి అండగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలుచేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండలం అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ,స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మర్పల్లి మండల పరిధిలోని రావులపల్లిగ్రామ సర్పంచిగా గెలుపొందిన వెంటనే గ్రామంలోని ప్రతి ఆడబిడ్డ పెండ్లికి 16,000/- రూపాయలు పెండ్లి కానుకగా అందిస్తానని హామీ ఇవ్వడం జరిగిందిఇచ్చిన హామీ ప్రకారం ఈరోజు రావులపల్లి గ్రామానికి చెందిన (బి ఆర్ ఎస్ )పార్టీ నాయకులు కలీం,కూతురు వివాహం జరుగగా ఇట్టి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి 16,000/- వేల రూపాయలు పెండ్లి కానుకగా అందించినట్లు మర్పల్లి మండలం (బి ఆర్ ఎస్ ) పార్టీ అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,తెలిపారు

# చలో కలెక్టరేట్ ను విజయవంతం చేయండి.

## 252 జీవోను సవరించే వరకు పోరాటం ఆగదు.

## జర్నలిస్టుల హక్కులను కాల రాస్తామంటే సహించేది లేదు.

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టి యు డబ్ల్యు జె హెచ్ 143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తలపెట్టిన ఈ నెల 27 శనివారం రోజున చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి యు డబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన నూతన జీవో 252 వర్కింగ్ జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ఉందని మండిపడ్డారు. నూతన జీవ ప్రకారం డెస్క్ జర్నలిస్టులు, కేబుల్ జర్నలిస్టులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కులను, సంక్షేమాన్ని కాలరాసే విధంగా ప్రభుత్వం ఆచరించినట్లయితే సహించేది లేదని ధ్వజమెత్తారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో విస్మరించారన్నారు. మెజార్టీ జర్నలిస్టుల సహకారంతో అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం అంతకంటే దారుణంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. నూతనంగా విడుదల చేసిన జీవో నెంబర్ 252ను వెంటనే సవరించని ఎడల రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నేతృత్వంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృత పరుస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, అబ్దుల్ జబ్బార్, దెబ్బేటి ప్రవీణ్, చేకూర్తి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో మారుమ్రోగిన అయ్యప్ప శరణు ఘోష....

## మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సదాశివపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి, ఆలయంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి, మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజల సంక్షేమం శాంతి, సుభిక్షత కోసం ప్రార్థించారు.సదాశివపేట పట్టణంలో అయ్యప్ప శరణు ఘోష మారుమ్రోగింది,అయ్యప్ప స్వాముల నిష్ఠ దీక్షతో చేసిన మహా పడిపూజలో అయ్యప్ప స్వామి దిగి వచ్చినట్లు అనిపించింది,ఈ కార్యక్రమానికి సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు,అనంతరం ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డిని, చింతా ప్రభాకర్ ను, నిర్వాహకులు శ్రీధర్ రెడ్డి,ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాట్లాడుతూ అయ్యప్ప స్వామి బోధించిన భక్తి, క్రమశిక్షణ, శరణాగతి,భావం నేటి సమాజానికి అత్యంత అవసరమని,యువత ఆ మార్గాన్ని అనుసరించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్,శివరాజ్ పాటేల్, చింతా సాయినాథ్, గ్రంథాలయ మాజీ చైర్మన్ హరికృష్ణ, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయంలో అపచారం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం రోజున అపచారం చోటుచేసుకుంది. అమ్మవారికి నివేదన నిర్వహించే పంట మనిషి షర్ట్, బనియన్తో నివేదన సమర్పించినట్లు, నివేదన సమర్పించే పరిచారకుడు ధోతి, భుజాలపై కండువా ధరించి నివేదన చేయవలసి ఉంటుందని భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ విస్తరణ పనులలో భాగంగా స్వామి వారికి ఏకాంతంగానే పూజలు నిర్వహిస్తున్న అర్చకులు. పాత పి.ఆర్.ఓ ఆఫీస్ లో రాజన్న ఆలయ నివేదనశాలలో నివేదన చేస్తున్నారు. ప్రసాదాలు తయారు చేస్తున్న వంట అర్చకులు గతంలో మద్యం మత్తులో నివేదనలు తయారు చేయగా, అమ్మవారి ప్రసాదాలు తయారు చేస్తున్న వారు కనీస నియమాలు పాటించలేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజన్న ఆలయ నిబంధనలకు విరుద్ధంగా ప్రసాదాలు తయారుచేసి నివేదన సమర్పించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు, వేములవాడ పట్టణ వాసులు కోరుతున్నారు.

# శివ నామస్మరణతో మారుమోగిన భీమన్న ఆలయం.

### బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ, తోపులాట.

### ఆలయ అధికారుల నిర్లక్ష్యం పై భక్తుల మండిపాటు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** ప్రముఖ శైవ క్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయాలు అయిన భీమేశ్వర స్వామి ఆలయం, శ్రీ బద్ది పోచమ్మ ఆలయంలో శనివారం రోజున భక్తుల రద్దీ నెలకొంది. వరుస సెలవుల నేపథ్యం మరియు మేడారం జాతర కేవలం ఒక నెల రోజుల సమయం మాత్రమే ఉండడంతో వేములవాడ ఆలయాలలో భక్తుల రద్దీ తీవ్రంగా ఉంది. మేడారం జాతరకు వెళ్లే భక్తులు ముందుగా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శనం చేసుకొని తమ తమ మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. భీమేశ్వరాలయంలో భక్తులు గంటల తరబడి వేచి ఉండి తమ ఇష్ట దైవమైన భీమన్నకు కోడె మొక్కులు, అభిషేకాలు, కళ్యాణం, సత్యనారాయణ స్వామి వ్రతాలు తదితర మొక్కులు చెల్లించుకుని భీమేశ్వరాలయంలో స్వామి దర్శించుకున్నారు. రాజన్న ఆలయ విస్తరణ, పునర్నిర్మాణం పనులు జరుగుతున్న సమయంలో భీమేశ్వరాలయం చిన్నదిగా ఉండడం భక్తులు భారీ సంఖ్యలో రావడంతో ఆలయ అధికారులు చేతులెత్తేశారు. భీమేశ్వరాలయంలో స్వామివారి దర్శించుకోవడానికి గంటలకు కొద్ది సమయం పడుతున్నది. శుక్రవారం రోజు మరియు శనివారం రోజు స్వామివారిని దర్శించుకున్న భక్తులు బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు



సమర్పించడం ఆనవాయితీ ప్రకారం శుక్రవారం వేకువ జాము నుండే వేలాదిమంది భక్తులు నెత్తిన బోనాలతో, సంకల పిల్లలతో, చేతులలో ముల్లె, మూటలతో బద్ది పోచమ్మ ఆలయానికి తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మరోవైపు వేలాదిగా తరలివచ్చిన బద్ది పోచమ్మ భక్తులను నియంత్రించడం, భక్తులకు సరిపడా సౌకర్యాలు కల్పించడంలో రాజన్న ఆలయ అధికారులు విఫలమయ్యారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. నెత్తిన బోనాలతో తరలివచ్చిన భక్తులు గంటల తరబడి క్యూ లైన్ లో వేచి ఉన్నప్పటికీ అమ్మవారి దర్శన భాగ్యం కలగకపోవడంతో కొంతమంది భక్తులు అమ్మవారి దర్శనం రోడ్డు బయట నుండే చేసుకుని తమ తమ మొక్కులు చెల్లించుకుని వెళు_న్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో క్యూలైన్లో ఉన్న భక్తులు రద్దీ అధికంగా ఉండడంతో ఒకానొక సమయంలో తోపులాట జరిగింది. ఆలయ అధికారులు వీఐపీల దర్శనాలపై చూపిన చొరవ, ప్రేమ, సామాన్య భక్తులపై, ఆలయంలో సౌకర్యాలపై చూపడం లేదని, దీంతో బద్ది పోచమ్మ అమ్మవారి సాక్షిగా మహిళా భక్తులకు, చంటి పిల్లలకు, వృద్ధులకు, దివ్యాంగులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. క్రమ పద్ధతి ప్రకారం బద్దిపోచం ఆలయ విస్తీర్ణ పనులు చేయకపోవడంతో భక్తులకు శాపంగా మారినట్లు పలువురు భక్తులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. జనవరి 28వ తేదీ నుండి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు జరిగే మేడారం జాతర కేవలం ఒక నెల సమయం ఉన్నందున ఇప్పటినుండే వేములవాడ రాజన్న ఆలయంలో ప్రతిరోజు వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారని, భక్తుల రద్దీకి తగిన సౌకర్యాలు కల్పించాలని రాజన్న భక్తులు, వేములవాడ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వం అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది రమేష్ ముదిరాజ్.




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 26(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మోమిన్ పేట, మండల పరిధిలోని వెల్చాల్ గ్రామానికి చెందిన న్యాయవాది రమేష్ ముదిరాజ్ కు కేంద్ర ప్రభుత్వం అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ గా నియమిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కేంద్ర ప్రభుత్వం తరపున తమ వాదనలను వినిపించేందుకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ పదవిలో నియమించింది. ఈ మేరకు తెలంగాణ హైకోర్టు అన్ని జిల్లా పరిధిలోని కోర్టుల్లో కేంద్ర ప్రభుత్వం తరపున కేసుల వాదనలను వినిపించేందుకు అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. న్యాయవాది రమేష్ గత 20 సంవత్సరాలుగా సివిల్ ,క్రిమినల్ కేసులను వాదిస్తూనే ,మరోవైపు అణగారిన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ న్యాయవాద వృత్తిని కొనసాగిస్తూ వస్తున్నారు. బాల్యము నుండి స్వయంసేవకులు, నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి, స్వగ్రామం వెల్చాల నుండి మండల స్థాయిలో బిజెపి అధ్యక్షులుగా కొనసాగుతూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్నందుకుతగిన సమయంలో, పార్టీ గుర్తించి తనను చేవెళ్ల పార్లమెంట్ లీగల్ సెల్ కన్వీనర్ గా నియమించింది అన్నారు. ప్రభుత్వ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా సహకరించినందుకు బిజెపిరాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, కేంద్ర ం మంత్రి కిషన్ రెడ్డి, సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గోకుల్ రామారావు, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెల రాజేందర్, కరణం ప్రహ్లాద రావు, జిల్లా మాజీ అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి, లకు, పార్టీ పెద్దలకు ఆయన , ప్రత్యేకంగా హృదయపూర్వకంగాకృతజ్ఞతలు తెలిపారు. వికారాబాద్ న్యాయస్థానం,బార్ అసోసియేషన్ తరపున రమేష్ ముదిరాజును ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్ర కిషోర్, సీనియర్ సివిల్ జడ్జి, వెంకటేశ్వర్లు, అదనపు జూనియర్ జడ్జి వైష్ణవి, సీనియర్ న్యాయవాదులు, కమల్ రెడ్డి, పరమానందరావు, లవ కుమార్, సంపూర్ణ ఆనంద్, యాదవ రెడ్డి ,మహమ్మద్ రఫీ, మాధవరెడ్డి ,నారాయణ, ఆనంద్, జగన్, తదితరులు పాల్గొన్నారు




**ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** 28/12/2025 న ఖైరతాబాద్ చౌరస్తాలో జరిగే మాజీ సి ఎల్ పి నాయకులు కీర్తిశేషులు శ్రీ పి జనార్దన్ రెడ్డి 18వ వర్ధంతి కార్యక్రమానికి రావాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన శ్రీమతి పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గం మరియు కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్)

# కుంభస్థలం లాంటి పెద్ద గ్రామ పంచాయతీ ల్లో గులాబి జెండా ఎగిరింది. మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.




వనపర్తిప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి .నీళ్లు ఇవ్వడానికి చేతకాక క్రాప్ హాలీడే ఇస్తున్నారు .రైతులు కష్టపడుతుంటే జిల్లా మంత్రి విహార యాత్ర చేస్తున్నాడు .పాలమూరు నది జాలాల హక్కుల సాధనకై సమావేశం .సోలిపూర్, సవాయి గూడెం ఫలితాలపై మీద కోర్టు లో కేసులు వేసాం..పెట్టుబడి లేని వ్యాపారం అంటే ఒక్కటే ఇతరులను విమర్శించడం..మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల చంద్ర శేఖర్ రెడ్డి .మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిఅధికార పార్టీ అహం, మద్యం, డబ్బుల ముందు ఫోటి లో నిలబడి గులాబీ జెండా మెడలో వేసుకుని ప్రజాక్షేత్రంలో యుద్ధం చేసి కుంభస్థలం లాంటి పెద్ద గ్రామ పంచాయతీ ల్లో గులాబి జెండా ఎగుర వేశారని ఎన్ని అడ్డంకులు సృటించిన రాష్ట్ర స్థాయి లో చరిత్ర సృష్టించారు గోపాల్ పేట మండల ప్రజలు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని తన నివాస గృహం నుండి స్థానిక నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం రాజాపేట గ్రామ శివారులో గల జిల్లా పార్టీ కార్యాలయంలో నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లకు అభినందనలు తెలుపుతూ పాలమూరు నది జాలాల హక్కుల సాధనకై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మీద అధికారం లోకి వచ్చిన తరువాత రెండు నెలలోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని లక్షల మంది రైతులు యూరియా కోసం నిలబడ్డారని, ప్రభుత్వ ఉద్యోగుల పదవి విమరణ తరువాత రావాల్సిన డబ్బు లు ఇవ్వలేదని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లో 60 మంది విద్యార్థులు చనిపోయారు, 700 మంది రైతులు చనిపోయారని ఇవ్వని ప్రభుత్వ వైఫల్యంకు నిదర్శనమన్నారు.

నీళ్లు అదించడానికి చేత కాక జూరాల ప్రాజెక్టు నుండి 45 రోజులు వరద నీరు వృధాగా సముద్రం లో కలిసిన తరువాత కే ఎల్ ఐ మోటార్లు ఆన్ చేసారని వరద నీరు వచ్చిన సమయంలో ఆన్ చేస్తే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. జూరాల ప్రాజెక్టు కు పైన గల ప్రభుత్వం తో మాట్లాడి గతంలో నీళ్లు అందించి క్రాప్ హాలీడే అనేది లేకుండా చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం వరద నీరు సముద్రం లోకి వెళ్లిన తరువాత కర్ణాటక తో మాట్లాడలేక క్రాప్ హాలిడే ప్రకటించారన్నారు. నీళ్లు లేక రైతులు కష్టపడుతుంటే ఇక్కడ ఉన్న జిల్లా మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి సోమశిలలో విహార యాత్ర చేస్తున్నాడని అయన విమర్శించారు. గులాబీ పార్టీ పుట్టినప్పటి నుండి ఎన్ని ఉద్యమాలు జరిగిన, ఎన్నికలు జరిగిన గులాబి నాయకుల పోరాటం వెళ్లకట్టలేనిదని పోరాడి ఓడిపోయినా వాళ్లు బాధ పడలేదు ఇక్కడికే అయ్యిపోయేలేదని భవిష్యత్ ఉందన్నారు. ప్రభుత్వం జెడ్పిటిసి, ఎంపిటిసి ల ఎలక్షన్ పెట్టడం లేదని పెడితే ప్రస్తుతం రైతు భరోసా ఇవ్వాలి కాదా అవి ఇవ్వలేక జెడ్పి టీసి, ఎంపిటిసి ఎన్నికల గురుంచి మాట్లాడడం లేదని నిధులు వస్తాయి కాబట్టి రెండు సంవత్సరాల తరువాత గ్రామ పంచాయతీ ఎన్నికలు పెట్టారని ఆ కోవలోనే నిధులు ఎక్కడ తిరిగి పోతాయని ఉద్దేశ్యంతో మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది ఎంత వరకు ఆపితే అంత వరకు ఆపడానికి జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలను వాయిదా వేస్తున్నారన్నారు ఎమ్మెల్యే, మంత్రులు విధాన పరమైన నిర్ణయాలు మాత్రమే అనుసరించాలి తప్ప పూర్తి స్థాయి లో గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచులకు చెక్ పవర్ ఉంటుంది. ప్రతి అంశం లో విషయ పరిజ్ఞానం పెంచుకోవాలి. ప్రజలతో సఖ్యతతో ఉండాలని నూతన సర్పంచులకు అయన సూచించారు.

గ్రామ పంచాయతీ లలో పాలక మండలి సమావేశం, ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామ సభ పెట్టాలని అందుకు సంబందించి కార్యదర్శి కు ఆదేశాలు ఇవ్వాలి సభలో చర్చించాల్సిన అంశాలను ఎజెండా లో పొందు పరిచి మాట్లాడాలన్నారు. పాత ట్రాక్టర్ల లకు పట్టిన దుమ్ము దులపండి చెట్లకు నీళ్లు పోయండని పారిశుద్ధం మంచి నీరు మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని . ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. వ్యక్తిగత పంచాయతీ లకు సర్పంచులు దూరంగా ఉండాలి అంతే తప్ప వ్యక్తిగత పంచాయతీలన్ని నెత్తిన వేసుకోవద్దని ప్రజలకు ఏది ఉపయోగమో అది చేయాలి మీరు చేసే పని మీదనే మీకు విలువ పెరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీ లకు మన డబ్బులు మనకు వస్తాయి జి ఎస్టీ చట్టం లో మనం కొనే ప్రతి దానికి ట్యాక్స్ ఢిల్లీ కి పోతుందని రాష్ట్రం నుండి ఎంత ట్యాక్స్ పోతుందో అంత ట్యాక్స్ ఢిల్లీ ఇవ్వాలి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జనాభా ను దృష్టిలో పెట్టుకుని మనిషి ఇంత అని నిధులను మంజూరు చేస్తారని . కొంతమంది కేంద్రం నుండి వస్తాయి అని చెబుతారు ఇవి ఎవరబ్బా సొమ్ము లు కావు మనం కట్టిన ట్యాక్స్ మనకు వస్తాయని ఆయన వివరించారు. దేశంలో అభివృద్ధి జరిగిన ఆదర్శ గ్రామాలను నూతన సర్పంచులు వెళ్ళి రావాలని అందుకు తగ్గ ఏర్పాట్లు తాను చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. గడిచిన రెండేళ్ల లో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లో తట్టెడు మన్ను తీయలేదు.ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు దిశగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లో భాగంగా తమ ప్రభుత్వం లో 90 శాతం పనులు పూర్తి చేసినప్పటికి మిగిలిన పనులను చేయకుండా గడిచిన రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మన్ను కూడా తీయలేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు . ఉమ్మడి పాలమూరు జిల్లాలో 35 లక్షల ఎకరాలు ఉండగా అందులో కేవలం 10 లక్షల ఎకరాల్లో సాగు అవుతుందని అందులో 9 లక్షల ఎకరాలకు కే సి ఆర్ ప్రభుత్వం లో సాగు నీరును అందించడం జరిగిందని మిగిలిన ఎకరాలకు నీళ్ల అందించడానికి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కు రూపకల్పన చేసి రిజర్వాయర్లు, పంపింగ్ స్టేషన్లు పనులు చేయడం జరిగిందని మిగిలి పోయిన పనులను పూర్తి చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. మనకు కృష్ణ నదిలో నికర జలాల్లో ఒక్క పాలమూరు కు 200 టి ఎం సి లు రావాలని కానీ ప్రాజెక్టు లలో 40 టి ఎం సి లు కూడా లేవన్నారు. ఆంధ్రాలో చంద్రబాబు కింద పని చేసిన ఆదిత్య నాథ్ అధికారి తెలంగాణ కు నీళ్లు వద్దని చెప్పిన వ్యక్తి ని తెలంగాణ ప్రభుత్వ నీటి సలహా దారుడిగా గా ఇక్కడి సి ఎం పెట్టుకున్నారని కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న జల దోపిడీని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. జనవరి నెలలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ల కే సి ఆర్ సభలు సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని అందుకు సంబందించి పార్టీ ఎ పిలుపునిచ్చిన ఉద్యమం కు అందరు తయారు అయ్యి ఉండాలని అందుకు గ్రామాల, మండల, నియోజకవర్గం, నాయకులతో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. సోలిపూర్, సవాయి గూడెం ఎన్నికల ఫలితాలపై కోర్టు కు వెళ్లాం.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సోలిపూర్, సవాయి గూడెం లో ముందుగా మనవాళ్ళు గెలిచారని అధికారులు చెప్పారు కానీ తరువాత కాంగ్రెస్ వాళ్లు గెలిచారని చెప్పారని దాని మీద కోర్టులో కేసు లు వేయడం జరిగిందన్నారు. త్వరలో నే తీర్పు వస్తుందన్నారు. అనంతరం శ్రీ రంగా పురం మండల కేంద్రానికి చెందిన వార్డు మెంబెర్ రాములు బిజెపి పార్టీ నుండి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు.పెట్టుబడి లేని వ్యాపారం అంటే ఒక్కటే ఇతరులను విమర్శించడం.... మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల చంద్ర శేఖర్ రెడ్డి.ప్రస్తుత కాలంలో ఎ పని చేయాలన్న ఖర్చు తో కూడుకున్నది కానీ ఎలాంటి ఖర్చు, పెట్టుబడి లేకుండా ఉండే వ్యాపారం అంటే అది కేవలం ఇతరులను విమర్శించడం అని అవతలి వాళ్లు ఎప్పుడు తిట్టుకుంటూనే ఉంటారని వాళ్లకు తిట్లు మాత్రమే మిగులుతాయని మనం ఎవరిని తిట్టమని మనం చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల చంద్ర శేఖర్ రెడ్డి అన్నారు. మీ వల్ల జనాలకు మంచి జరగాలి ఆ దిశగా సర్పంచ్ లు పని చేయాలని 1994 ఎన్నికల్లో తాను అప్పాయపల్లి గ్రామాల్లో ఏజెంట్ పెట్టె పరిస్థితి లేకుండే అని కానీ నిరంజన్ రెడ్డి నాయకత్వం లో ప్రతి సారి మన వాళ్లు గెలవడం హర్షించదగ్గ విషయమన్నారు. సర్పంచ్ లు చట్టం లో మీకు ఉన్న బాధ్యతలు ఏమిటి అధికారం ఏమిటి అనేది తెలుసుకోవాలి నేర్చుకోవాలి అనుభవాని గడించాలని ప్రతి దానికి డబ్బు అవసరం లేదని మనసు పెట్టి ప్రజలోకి వెళ్ళితే ఆదరిస్తారని ఆయన వివరించారు. 2018 లో అప్పటి తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ రాజ్ చట్టం తీసుకుని రావడం జరిగిందని అందులో అన్ని అంశాలు ఉంటాయని నిధులను రాజ్యాంగ సవరణ 73, 74 ద్వారా స్టేట్ ఎలక్షన్ కమిషన్ వచ్చిందని ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు నిర్వహించాలి కాబట్టి ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించారని కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిదులు నేరుగా గ్రామ పంచాయతీ లకు వస్తాయని ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. పాత వరంగల్ ప్రస్తుత మహబూబాబాద్ లో బి ఆర్ ఎస్ అభ్యర్థులు గెలిచిండు అని పత్రం ను తీసుకుని ఇంటికి వెళ్లిన తరువాత కాంగ్రెస్ పార్టీ గెలిచినట్లుగా ఇచ్చారని వాటి మీద కోర్టు కు వెళ్లడం జరిగిందని అందుకు సంబందించి ప్రతి ఖర్చు కే సి ఆర్ పెట్టు కోవడం జరుగుతుందన్నారు. గ్రామాలలో క్రమం తప్పకుండ గ్రామ సభలు పెట్టాలని ప్రతి అంశాన్ని రికార్డ్ లో పొందుపరాచాలని గ్రామ సభ పెట్టకుంటే పంచాయతీ కార్యదర్శి ఒక లెటర్ పెట్టడం వల్ల సర్పంచులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. గ్రామాల్లో పారిశుద్ధం, తాగు నీరు, విద్య, వైద్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజల కోసం కే సి ఆర్ మిషన్ భగీరథ ద్వారా నీళ్ల ట్యాపింగ్ పెడితే ప్రస్తుత ప్రభుత్వం నీళ్లను వదిలి పెట్టి ఫోన్ ట్యాపింగ్ పెట్టారన్నారు. నాయకులు, కార్యకర్తలు రెండే లక్ష్యాలు ఒకటి కే సి ఆర్ ముఖ్యమంత్రి కావడం, రెండవది ,నిరంజన్ రెడ్డి.అసెంబ్లీ లోకి పోవాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తల మీద ఉంటుందన్నారు . ఈ కార్యక్రమం లో నాగం తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, మాజీ ఎంపిపి కృష్ణ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షులు మాణిక్యం, నాయకులు విజయ్, కురుమూర్తి యాదవ్,చిట్యాల.రాము తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com